నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం డిసెంబర్ 27, 2024



చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శాఖమూరి హరిబాబు

నవతెలంగాణ-ఖానాపురం

పాకాల ఆయకట్టు చివరి పంట పొలాల సాగుకు పూర్తిస్థాయి నీరు అందిస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో పాకాల ఆయకట్టు కింద యాసంగి పంట సాగుకు పూర్తి టైబంది ఖరారు చేశారని తెలిపారు. యాసంగి పంట సాగుకు గోదారి జలాలను పాకాలకు సరస్సుకు తరలించారు. గత రాత్రి పాకాల సరస్సులోకి గోదారి జలాల అందడంతో స్థానిక నాయకులతో కలిసి వారు గురువారం సందర్శించినట్లు పేర్కొన్నారు. రైతులు అధైర్య పడవద్దని ఎమ్మెల్యే సహకారంతో చివరి ఆయకట్టు సాగుకు పూర్తిస్థాయి నీరు అందిస్తామని వారు వెల్లడించారు. అనంతరం పాకాల సరస్సులో చేరుతున్న గోదారి జలాలకు పుష్పాంజలులు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, నీటిపారుదల శాఖ డిఈ రమేష్, ఏఈ రమేష్, మండల నాయకులు వీరమనేని సాగర్‌రావు, ఎలగందుల రాజు, పిండి కుమార్‌లతోపాటు పలువురు ఉన్నారు.



29న జోనల్ స్థాయి క్రీడలు

మైదానాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట జోనల్‌స్థాయి వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి మండలాల అండర్-16 బాలురు, బాలికల కబడ్డీ క్రీడోత్సవాలను ఈ నెల 29న వర్ధన్నపేటలో నిర్వహించనున్నారు. గురువారం క్రీడా మైదానం ను వర్ధన్నపేట స్థానిక కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. 29న మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కీ.శే. డాక్టర్ రవీందర్‌రెడ్డి హాస్పిటల్ వెనకాల ఉన్న క్రీడామైదానంలో క్రీడలు జరుగుతున్న సందర్భంగా మైదానాన్ని పిఈటీ అసోసియేషన్ చైర్‌పర్సన్ హాసనోద్దీన్, కబడ్డీ జోనల్ స్థాయి అసోసియేషన్ ప్రసిడెంట్ షాబీర్‌అలీ, కబడ్డీ మండల స్థాయి ప్రసిడెంట్ నాగెల్లి రవీందర్, వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైస సురేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్, చీటూరి రాజు, సిలివేరు శ్రీధర్ యాదవ్, దుబ్బాక శివ, విలాసారపు వెంకట్, తూల్ల రవి, మాజీ ఎంపీటీసీ సూరారపు నిరంజన్ పలువురు క్రీడ మైదానాన్ని పరిశీలించారు.



బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్‌లో గ్రామపంచాయతీ కరోబార్ తక్కలపల్లి వెంకటేశ్వర్లురావు తల్లి తక్కలపల్లి కాంతమ్మ గురువారం మరణించగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్‌రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామంలోని పులి ఎల్లాగౌడ్ ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా కుటుంబాన్ని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ నాయకులు గుండారపు అంజన్‌రావు, మాసాని యాకూబ్, ఉడుతబోయిన కృష్ణ, మాసాని భాస్కర్, మందరాజ్, తొర్రి వెంకన్న, బిక్షపతి, సట్ల వెంకటేష్, గంధం బాలరాజ్, పులి వెంకన్న, పులి రవీందర్, పులి నరేందర్, దాసరి లింగయ్య, పులి కృష్ణమూర్తి, మహేష్ పాల్గొన్నారు.



ఖోఖో పోటీల నిర్వహణకు రూ.5లక్షలు సాయం

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో జనవరి 11న 57వ రాష్ట్రస్థాయి సీనియర్ ఖోఖో పోటీల నిర్వహించనున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకుడు కోట రాంబాబు తెలిపారు. ఈ పోటీలను నిర్వహించేందుకు గాను పారిశ్రామికవేత్త, కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్‌రెడ్డి-స్వప్న రూ.2లక్షల నగదును సాయంగా నిర్వాహకుడు రాంబాబుకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు వీరగొని రాజ్‌కుమార్, మాజీ వార్డు సభ్యులు తోడు రాజేష్, జనార్ధన్ ఇతరులు పాల్గొన్నారు.



గుమస్తా కార్మికుల ప్యాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆల్ షాప్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ పాత బీట్ బజార్‌లో గుమస్తా కార్మికుల లేబర్ సెలవుల ప్యాకెట్ క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటీయు వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన లేబర్ సెలవులను కార్మికులు ఉపయోగించుకోవాలన్నారు. ఇప్పటికే చాలీచాలని వేతనాలతో కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతూ తక్కువ వేతనాలతో రోజుకు 12గంటలు పని చేస్తున్నప్పటికీ వారికి ఎలాంటి హక్కులు, భద్రత లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని యజమాన్యాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కుమార్, శంకర్, రాజు, యాదగిరి, దానం కుమార్, ఇనుముల సుధాకర్, వెంకట్, రాఘవరెడ్డి, శ్యామ్ పాల్గొన్నారు.

సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు రెడ్లవాడ విద్యార్థులు

నవతెలంగాణ-నెక్కొండ



సీఎం కప్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు నెక్కొండ మండల రెడ్లవాడ విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లాస్థాయి పోటీల్లో ఎంపికైన రెడ్లవాడ విద్యార్థులు ఈ నెల 27నుండి మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు భార్గవి, నిహారిక, చరణ్ పాల్గొంటారన్నారు. అలాగే హైదారాబాద్‌లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగే అత్యా-పాత్యా క్రీడలో శైలజ, నిరోషా, ప్రవళిక, సంగీత, మహేష్, చరణ్, సంతోష్, హరిక్రిష్ణ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఏంతఈఓ రత్నమాల తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఎంతఈఓ రత్నమాల, పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం సునిల్, ఫిజికల్ డైరెక్టర్ సతీష్‌కుమార్ లు అభినందించారు.

ఏడాదిగా 'ఎనుమాముల' ఖాళీనే..

మార్కెటింగ్‌లో నియామకాలు నిల్..
ఔట్‌సోర్సింగే దిక్కు
30 ఏండ్లుగా ఇదే దుస్థితి
ఎనుమాముల మార్కెట్‌కు పాలకవర్గమేదీ..?





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మార్కెటింగ్ శాఖలో నియామకాలు లేక గత 29 ఏండ్లుగా ఔట్‌సోర్సింగ్ సిబ్బందితోనే పాలనా వ్యవహారాలను లాక్కొస్తున్నారు. 2024 సంవత్సరం ముగియనుండడంతో ఈ ఏడాది మార్కెటింగ్ శాఖలో వచ్చిన మార్పులు, కొత్త నియమకాలు, సంఘటనలను సమీక్షించు కోవాల్సిన వసరం ఎంతైనా వుంది. వరంగల్ కేంద్రంగా జాయింట్ డైరెక్టర్ మార్కెటింగ్, డిప్యూటీ డైరెక్టర్, వరంగల్, హన్మకొండ జిల్లాల మార్కెటింగ్ అధికారుల కార్యాల యాలతో పాటు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వరంగల్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయాలున్నాయి. మార్కెటింగ్ శాఖలో 1994 తరువాత నియామకాలు చేపట్టకపోవడంతో నాటి నుండి నేటి వరకు ఔట్‌సోర్సింగ్‌లోనే సిబ్బందిని నియమించి వారితోనే పనులను నడిపిస్తున్నారు. ఎన్ని పోస్టులు ఖాళీగా వున్నాయో, అందులో సగం కూడా ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని నియమించకుండా, అరకొర సిబ్బందితోనే పాలనా వ్యవహారాలను నెట్టుకొస్తున్నారు. ఇదిలావుంటే ఉమ్మడి వరంగల్ జిల్లాలో అన్ని మార్కెట్ కమిటీలకు పాలక వర్గాలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయినా, అతిపెద్ద మార్కెట్ ఎనుమాముల మార్కెట్‌కు నేటికీ పాలకవర్గాన్ని నియమించకపోవడం గమనార్హం.

ఏడాదిగా ఎనుమాముల ఖాళీనే..

వరంగల్ ఎనుమాముల మార్కెట్ చైర్మన్‌గా దిడ్డి భాగ్యలక్ష్మీ పదవీ కాలంలో 2023లోనే ముగిసింది. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇటీవలె ఏడాది పూర్తయ్యింది. ఈ ఏడాదిలో ఎనుమాముల మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవిని భర్తీ చేయకపోవడం విస్మయాన్ని కలిగిస్తుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో చాలా వ్యవసాయ కమిటీలకు ప్రభుత్వం పాలకవర్గాలను నియమించింది. ఎనుమాముల మార్కెట్ కమిటీ మాత్రం నేటికీ పెండింగ్‌లో వుండడంతో మార్కెట్‌లో ఆలనాపాలన కరువైంది.

గిట్టుబాటు ధరల కోసం పత్తి రైతుల ఆందోళన

వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో ఈ ఏడాది పత్తి సీజన్‌లో ధరలను గణనీయంగా తగ్గించడంతో రైతులు ఆందోళనకు దిగిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద మార్కెట్‌ను సందర్శించి చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, వ్యాపారులతో చర్చలు జరిపి పరిస్థితిని చక్కదిద్దారు. నర్సంపేటలోనూ ధాన్యం రైతులు సన్నాలను కొనుగోలు చేయడం లేదని ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పలు రకాల సన్నాలకు చెందిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. ఈ విషయంలోనూ కలెక్టర్ జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించారు.

మార్కెటింగ్‌లో నియామకాలు నిల్..

మార్కెటింగ్ శాఖలో రాష్ట్ర ప్రభుత్వం గత 29 ఏండ్లుగా నియామకాలను చేపట్టకపోవడం విస్మయాన్ని కలిగిస్తుంది. లక్ష్మీపురంలో వున్న వరంగల్ మార్కెటింగ్ జాయింట్ డైరెక్టర్ కార్యాలయం, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, వరంగల్ డిఇ కార్యాలయాలతో పాటు మార్కెటింగ్ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయాల్లో రెగ్యులర్ సిబ్బంది లేరు. రెగ్యులర్ సిబ్బంది పదవీ విరమణ చేశాక ఆ పోస్టుల్లో ఔట్ సోర్సింగ్ సిబ్బందిని నియమించుకొని పనిచేయించుకుంటున్నారే తప్పా రెగ్యులర్‌గా సిబ్బందిని నియమించకపోవడం గమనార్హం. జాయింట్ డైరెక్టర్ కార్యాలయంలో ఐదారుగురు ఔట్ సోర్సింగ్ సిబ్బందితో పనులు చేయించుకుంటున్నారు. వరంగల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో 25మంది అధికారులు, సిబ్బంది ఉండాల్సి వుండగా ప్రస్తుతం ఒకే ఒక్క మహిళ డిఇ పని చేస్తున్నారు. ఆ మహిళ డిఇని సైతం హైద్రాబాద్‌కు డిప్యూటేషన్‌పై పంపడం విస్మయాన్ని కలిగిస్తుంది. హైద్రాబాద్ నుండి ఒక సీనియర్ అసిస్టెంట్‌ను వరంగల్ ఇఇ కార్యాలయానికి వారానికి రెండు, మూడు సార్లు పంపి అవసరం మేరకు పలు పనులు చేయించుకుంటున్నారు. లక్ష్మీపురంలో వున్న వరంగల్ డిఇ కార్యాలయంలో సైతం 10 మంది సిబ్బంది వుండాల్సి వుండగా ఒక్కరూ రెగ్యులర్ అధికారులు, సిబ్బంది లేకపోవడం గమనార్హం.కార్యాలయంలో ఐదుగురు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పని చేస్తున్నారు.

ఒకే డిఇకి ఐదు పోస్టులు

ఖమ్మం మార్కెటింగ్ డిఇ మారపల్లి ఎల్లేశ్‌కు వరంగల్ మార్కెటింగ్ ఇఇగా అదనపు బాధ్యతలు ఇచ్చారు. వరంగల్ డిఇగా, ఎనుమాముల మార్కెట్ డిఇగా, కరీం నగర్ మార్కెటింగ్ డిఇగా కూడా ఇన్‌ఛార్జి బాధ్యతల్లో వుండడం విశేషం. ఖమ్మం మార్కెటింగ్ రెగ్యులర్ డిఇగా పని చేస్తున్న ఎల్లేశ్ ఐదు పోస్టులు అదనపు ఇన్‌ఛార్జిగా వున్నారు. 12 జిల్లాలకు విస్తరించి వున్న ఈ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ విభాగంలో రెగ్యులర్ అధికారులు, సిబ్బంది లేక పనులు కుంటుపడుతున్నారు. వరంగల్‌లో పండ్ల మార్కెట్ పనులు పూర్తి కాలేదు. ఖమ్మంలోనూ కొత్తగా మార్కెట్ యార్డును నిర్మిస్తున్నారు. ఎనుమాముల మార్కెట్‌లోనూ పలు పనులు అధికారులు సిబ్బంది లేక నత్తనడక నడుస్తున్నాయి.

ఎనుమాముల మార్కెట్ కార్యదర్శిగా పోలెపాక నిర్మల

వరంగల్ ఎనుమాముల మార్కెట్ నూతన కార్యదర్శిగా పోలెపాక నిర్మల బదిలీపై వచ్చారు. అంతకుముందు కార్యదర్శిగా పని చేసిన బివి రాహుల్ సూర్యపేటకు బదిలీపై వెళ్లారు. అవినీతి ఆరోపణలపై రాహుల్‌పై విచారణ కొనసాగుతుంది. మార్కెటింగ్ శాఖలో భారీగా బదిలీలు చేశారు. గ్రేడ్2 కార్యదర్శులు చందర్‌రావు, బియాబాని పదవీ విరమణ చేశారు. వీరిస్థానంలో గ్రేడ్ 2 కార్యదర్శులుగా రాము, అంజన్‌రావులు బాధ్యతలు స్వీకరించారు.

మార్కెటింగ్ జాయింట్ డైరెక్టర్‌గా ఉప్పుల శ్రీనివాస్

వరంగల్ మార్కెటింగ్ జాయింట్ డైరెక్టర్‌గా ఉప్పుల శ్రీనివాస్ తాజాగా బదిలీపై వచ్చారు. డిప్యూటీ డైరెక్టర్‌గా పద్మావతి బాధ్యతలు తీసుకున్నారు. ఖమ్మం మార్కెటింగ్ డిఇ మారపల్లి ఎల్లేశ్ వరంగల్ మార్కెటింగ్ ఇఇగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మార్కెటింగ్ శాఖలో భారీగా బదిలీలు జరిగాయి.

బోనస్ డబ్బుల కోసం రైతుల ఆందోళన

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని జమాల్‌పురంలో రోల్లకల్ నవజీవన్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో సన్నవడ్లకు సంబంధించి బోనస్ పడటం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. గ్రామానికి చెందిన సుమారు 30మంది రైతులు కాంటాలు నిర్వహించి 15రోజులు అవుతుందని, ధాన్యం డబ్బులు ఖాతాల్లో జమ అయినప్పటికీ ఇంతవరకు బోనస్ డబ్బులు పడటం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం రైతులు గోపాల్‌రావు, పిడుగు ఎల్లయ్య, పిడుగు ఉప్పలయ్య, బండి మల్లయ్య ,పిడుగు సాంబయ్య ,భైరబోయిన సంపత్, భైరబోయిన సదయ్య ,సింగం బాబు, జిల్లా వెంకన్న ,పిడుగు సారయ్య, బోయిన రవి, దుడ్డు శ్రీనివాస్, బోయిన రంజిత్ మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు చెప్పినప్పటికీ దురుసుగా ప్రవర్తిస్తూ, పట్టించుకోవడంలేదని ఆగ్రహ వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తమకు బోనస్ డబ్బులు పడే విధంగా చూడాలని వారు కోరుతున్నారు.

సర్వే సమాచారాన్ని ఆప్‌లో నమోదు చేయాలి

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్



ఇందిరమ్మ ఇళ్ల కోసం నిర్వహిస్తున్న సర్వే సమాచారాన్ని ఆప్‌లో నమోదు చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. నగర పరిధిలోని ఖాజీపేట సర్కిల్ 56వ డివిజన్ మారుతినగర్‌లో కొనసాగుతున్న సర్వే తీరును కమిషనర్ గురువారం ఆకస్మికంగా పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించేందుకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్దేశిత గడువులో సర్వేను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని, సర్వే తీరును డిప్యూటీ కమిషనర్లు ఆర్‌ఓలు ఆర్‌ఐలు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. వార్డు ఆఫీసర్‌లు, ఆర్‌పిలు సర్వే నిర్వహించే క్రమంలో సంబంధిత డాక్యుమెంట్స్‌ను పరిశీలించి ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆప్‌లో నమోదు చేయాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రవీందర్, వార్డు ఆఫీసర్ జెట్టి రాజు, జూనియర్ అసిస్టెంట్ స్వాతి, ఆర్‌పి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో కానరాని అభివృద్ధి

అస్పష్టత, అనుమానాస్పదనమైన పాలన

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-నెక్కొండ



తెలంగాణలో ప్రజలు ఆశపడి ఏ మార్పు కోసమైతే కాంగ్రెస్‌కు అవకాశమిచ్చారో అదికాస్తా అందనిద్రాక్షగానే మిగిలిపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి ఇంచుమందమైన కదల్లేని పరిస్థితి తలెత్తిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నెక్కొండలో గురువారం విలేకరుల సమావేశంలో పెద్ది మాట్లాడుతూ మార్పు కోసం ప్రజలు అవకాశమిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అస్పష్టత, అనుమానాస్పాదంగా సాగుతోందని, ప్రజల ఆశలపై కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు చల్లిందని, కొత్త నిధులు తెచ్చేది మానేసి గతంలో మంజూరై జరుగుతున్న అభివృద్ధి పనులకు బ్రేక్(అడ్డుకట్ట) వేసి ఈ ప్రాంత అభివృద్ధికి ద్రోహం చేసి జరుగుతున్న అభివృద్ధికి గొడ్డలికాటు వేశారన్నారు. సూక్ష్మస్థాయిలు పరిశీలన చేసి నెక్కొండ మండల అభివృద్ధికి కోట్లాది నిధులు వరదలా తెచ్చానని, ప్రతి గ్రామం, తండా, వార్డుకు రోడ్లు, అభివృద్ధి పథకాలను చేర్చిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఎమ్మెల్యేగా ప్రజలు ఆశపడి మార్పు కోసం అవకాశామిచ్చిన నర్సంపేట నియోజకవర్గంలో నెక్కొండకు నేటికి తెచ్చిన నిధులపై చెప్పగల సత్తా లేదన్నారు. నెక్కొండ ప్రజలు ఎమ్మెల్యేగా అవకాశామిచ్చిన వారిలో నేను, ప్రస్తుత ఎమ్మెల్యేతో పాటు ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్‌రెడ్డికి సైతం నెక్కొండ ప్రజలు అవకాశమిచ్చారని, దీనిని దృష్టిలో పెట్టుకుని వేంనరేందర్‌రెడ్డి నెక్కొండ అభివృద్ధికి తోడ్పాటు నందించాలన్నారు. నెక్కొండ మండలంలో చిన్న కొర్పోలు-పెద్దకొర్పోలు, నాగారం-ఇంటికన్నె గ్రామాల నడుమ వట్టివాగుపై బ్రిడ్జిల నిర్మాణం కోసం 18 వేల కోట్లు మంజూరు చేయించి ప్రారంభిస్తే 14 నెలలు గడుస్తున్నప్పటికీ పనులు ఎందుకు ప్రారంభం కాలేదని ప్రశ్నించారు. తండాలకు బీటీ రోడ్లు తెస్తే ఎమ్మెల్యే దొంతి లెటర్ రాసి బీటీ రోడ్లను రద్దు చేయించి గిరిజనుల అభివృద్ధికి అడ్డుకట్ట వేశారని, ఆత్మ పరిశీలన చేసుకోవాల న్నారు. నెక్కొండ మండల అభివృద్ధిపై ఎమ్మెల్యేతో పాటు సీఎం సలహాదారు నరేందర్‌రెడ్డిపై బాధ్యత ఉందన్నారు. నియోజకవర్గంలో అధికారుల పనితీరు దుబుస్సాకరంగా ఉందని, పోలీసులు మాత్రమే ఉత్సాహంగా పని చేస్తున్నారన్నారు. నెక్కొండ మున్సిపాలిటీపై స్పష్టత కొరువడిందని, ప్రజల్లో గందరగోళ పరిస్థితి నెలకొని అస్తిత్వం దెబ్బతినే పరిస్థితి నెలకొందన్నారు. నెక్కొండకు ఏరియా ఆసుపత్రి ఇస్తారో, ఇవ్వరో వెంటనే ప్రతికముఖంగా ప్రకటించాలన్నారు. సమావేశంలో సొసైటీ చైర్మన్ మారం రాము, మండలపార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్, మాజీ జెడ్పిటిసి సరోజనహరికిషన్,బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ మారం రాము, మాజీ జోడ్పి కోఆప్షన్ సభ్యులు అబ్దుల్‌నబి, పట్టణ అధ్యక్షులు కొనిజేటి బిక్షపతి, మాజీ ఉపసర్పంచ్ వీరభద్రయ్య, తాటిపెల్లి శివకుమార్, సూరం రాజిరెడ్డి, బాదావత్ రవి, కొర్లపాటి ప్రభాకర్, కుమారస్వామి, సత్యం, శ్రీనివాస్, శోభన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలో 28న నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. గ్రామాల వారీగా గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రతీ గ్రామంలో పార్టీ జెండా ఎగరవేయాలని, పండుగ వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. పర్వతగిరి మండల కేంద్రంలో పార్టీ ఆవిర్భావ వేడుకలకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌పై దాడి హేయమైన చర్య

- ట్రెంగా జిల్లా అధ్యక్షుడు భూక్య కస్నానాయక్


నవతెలంగాణ-పర్వతగిరి



మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని (కాప్రా) రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమేష్‌పై జరిగిన దాడి హేయమైన చర్య అని, తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ సంఘం (ట్రెంగా)వరంగల్ జిల్లా అధ్యక్షుడు భూక్య కస్నా నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విధి నిర్వహణలో భాగంగా ప్రభుత్వ భూమిని పరిరక్షిస్తుండగా ఆర్‌ఐపై దుండగులు దాడికి పాల్పడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. వెంటనే ప్రభుత్వం విచారణ చేపట్టి భాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

తాటిచెట్టుపై పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని గోపన పల్లికి చెందిన కల్లుగీత కార్మికుడు కారింగుల అశోక్ తాటి చెట్టుపై నుండి జారిపడి తీవ్ర గాయాలయ్యాయి. రోజు వారీగా అశోక్ బుధవారం సాయంత్రం సుమారు 5:45 ప్రాంతంలో తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న సమయంలో అనుకోకుండా జారిపడ్డాడు. వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. ప్రభుత్వ పరంగా తనను ఆదుకోవాలని బాధితుడు అశోక్ వేడుకున్నారు.

విలీన సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఈ నెల 28న హైదరాబాదులో జరుగుతున్న న్యూ డెమోక్రసీ విలీన సభను జయప్రదం చేయాలని న్యూ డెమోక్రసీ నాయకులు బండి కోటేశ్వరరావు, గంగుల దయాకర్ పిలుపునిచ్చారు. గురువారం వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ చౌరస్తాలో విలీన సభ వాల్‌పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023లో న్యూ డెమోక్రసీ పార్టీలో ఏర్పడిన చీలిక చారిత్రక తప్పిదమని అన్నారు. దీనివల్ల విప్లవోద్యమానికి భారీగా నష్టం జరిగినట్లు రెండు కేంద్ర కమిటీలు అభిప్రాయపడి ఐక్యత కోసం గత ఆరు నెలలుగా కృషి చేసి విలీనం కావడానికి నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బండి కుమారస్వామి, గంద్రతి హరిబాబు, ఎండీ ఖాన్, రంజిత్, కష్ణ, రాజేందర్, సాంబయ్య అక్బర్, వీరయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
శుక్రవారం | డిసెంబర్ 27, 2024 | www.navatelangana.com

మంత్రి సీతక్కకు సమగ్రశిక్ష ఉద్యోగుల వినతి

నవతెలంగాణ-వేలేరు

తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని కోరుతూ గురువారం సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ తరఫున మంత్రి సీతక్కకు మండల కేంద్రం వేలేరులో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు మాట్లాడుతూ తాము చాలీచాలని వేతనాలతో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్నామని, కుటుంబాలను పోషించికోలేక పిల్లలకు ఉన్నత చదువులు చదివించలేక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. మంత్రి సీతక్క స్పందిస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమగ్రశిక్ష ఉద్యోగులు సిహెచ్ రాజ్‌కుమార్, మేఘమాల, జోష్ణ, రోజా మండల మండల విద్యా వనరుల కేంద్రంలో, కాంప్లెక్స్ స్థాయిలో పని చేస్తున్న సిబ్బంది, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.





పంట రక్షణ కోసం కరెంట్ వైర్లు అమర్చొద్దు

ఎన్పీడీసీఎల్ ఏఈ చందూలాల్

నవతెలంగాణ-శాయంపేట

అటవి పందుల బెడద నుంచి పంటలను కాపాడుకోవడానికి రైతులు పంటల చుట్టూ కంచె ఏర్పాటు చేసి వాటికి 11కేవీ వైర్ల నుంచి విద్యుత్ కనెక్షన్ ఇస్తున్నారని, ఇది చాలా ప్రమాదమని ఎన్పీడీసీఎల్ ఏఈ చందులాల్ తెలిపారు. మండలంలోని గోవిందాపూర్ గ్రామంలో గురువారం 11కేవీ విద్యుత్ వైర్లకు పంట రక్షణకు అక్రమ కనెక్షన్ వేసుకున్న వైర్లను గుర్తించి సిబ్బందితో తొలగించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ పంట చుట్టూ ఇనుప తీగలతో కంచె ఏర్పాటు చేసి 11 కేవీ విద్యుత్ వైర్ల నుండి విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంతో అడవి పందులు తాకగానే అవి మరణిస్తున్నాయని, కానీ వెంటనే విద్యుత్తు సరఫరా నిలిచిపోతుందన్నారు. దీంతో అర్ధరాత్రి సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. రాత్రి వేళల్లో విద్యుత్ క్రమబద్ధీకరణకు వచ్చే విద్యుత్ సిబ్బంది కూడా ప్రమాదాల బారినపడే సంఘటనలు ఉన్నాయన్నారు. ఇలాంటి ఘటనలలో విద్యుత్ ప్రమాదాలు జరిగితే విద్యుత్ శాఖకు ఎలాంటి సంబంధం ఉండదని హెచ్చరించారు. రైతులందరూ సహకరించి విద్యుత్ మెయిన్ వైర్ల నుండి అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకోవద్దని, విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ కోరారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు శ్రీతేజ్ ఎంపిక

నవతెలంగాణ దామెర



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చీఫ్ మినిస్టర్ కప్ 2024లో భాగంగా డిసెంబర్ 21న ఉమ్మడి వరంగల్ జిల్లా హ్యాండ్‌బాల్ జూనియర్ బాయ్స్ స్థానిక జవహర్లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో దామెర మండలంలోని పులుకుర్తి గ్రామానికి చెందిన గోవిందు శ్రీతేజ్ పాల్గొని అద్భుతమైన ఆటను ప్రదర్శించి డిసెంబర్ 27నుండి 29వరకు జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ జూనియర్ చీఫ్ మినిస్టర్ కప్ 2024కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శ్రీతేజ్‌ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు జుమ్మునాయక్, ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ జెట్టి రాజేశ్వర్, ఆనంద్, మాజీ ఎంపీటీసీ వేణుగోపాల్, మాజీ సర్పంచ్ సరస్వతి, వెంకన్న అభినందించారు.



పీహెచ్‌సీలో డీఎంహెచ్ఓ తనిఖీ

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య సందర్శించి తనిఖీ చేశారు. ఆస్పత్రిలో వయోవృద్ధుల కోసం నిర్వహిస్తున్న సేవలను పరిశీలించి స్వయంగా వారికి పరీక్షలు నిర్వహించారు. అనంతరం ల్యాబ్, ఫార్మసీని పరిశీలించారు. చికిత్స కోసం వచ్చిన రోగులతోతో మాట్లాడి సేవలు ఎలా అందుతున్నాయో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ అప్పయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అందించే వైద్య సౌకర్యాలను వినియోగించుకోవాలని, అక్కంపేట ,పెద్దాపూర్‌పల్లె దవాఖానాల్లో డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ క్లినిక్‌లో మహిళలకు 8రకాల వైద్య సేవలు అందించనున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్సింగరావు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



అంబులెన్స్‌ల్లో ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-సుబేదారి

నవ జాతా శిశువుల అంబులెన్స్,108,102 గ్రీన్‌హెల్త్ సర్వీసెస్ తెలంగాణ రాష్ట్ర హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ హెడ్ కిరణ్ కిషోర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. హనుమకొండ జిల్లాలోని 108, 102, నవజాత శిశు అంబులెన్స్‌ను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి జిల్లాలోని ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ప్రజలకుచలికాలంలో సంభవించే ప్రమాదాల నుండి ఎలా కాపాడాలి, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను అతి తక్కువ సమయంలో ప్రమాద సంఘటనకు చేరుకొని క్షతగాత్రులను కాపాడి,నవజాత శిశువులకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేసి ప్రభుత్వానికి, గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థకి గొప్ప పేరుని తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ శివ కుమార్, జిల్లా మేనేజర్ లక్ష్మణ్, 108,102 ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

ధర్నాకు తరలిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

నవతెలంగాణ-దామెర

సమగ్రశిక్ష ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా గత 16 రోజుల నుండి తమ డిమాండ్ల సాధన కోసం ఉద్యోగ భద్రత ఇతర సమస్యలపై ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నిరవధికంగా సమ్మె చేస్తున్న నేపథ్యంలో గురువారం హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద నిర్వహిస్తున్న ధర్నాకు సమగ్ర శిక్ష ఉద్యోగులు, టిపిటిఎఫ్ ఉపాధ్యాయులు వెళుతున్నట్లు టిసిఆర్పి రాష్ట్ర సెక్రటరీ గోవిందు నరేష్ తెలిపారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ నగరం భీమారంలో దుర్గామాతా ఆలయంలో గురువారం మధ్యాహ్నం అయ్యప్పస్వామి మహా మండల పడిపూజ ఘనంగా నిర్వహించారు. గురు స్వామి శరత్‌చంద్ర శర్మ, వీరస్వామిగౌడ్ ఆధ్వర్యంలో 200 మంది అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్ర



మంలో అభిషేకాలు,ప్రత్యేక పూజలు, రుద్రాభి షేకాలు ఘనంగా నిర్వహించి మండల మహా పదునెట్టంబాడి మెట్ల పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రసాద్ గురుస్వామి దంపతులు అయ్యప్పస్వాములకు మహా అన్నదానం నిర్వహించారు. గాయకుడు గోవర్ధన్,అయ్యప్ప స్వామి భజన పాటలు భక్తి గీతాలు అద్భుతంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పెరుమాండ్ల శ్రీనివాస్‌గౌడ్, ధనుంజయగౌడ్, కార్పొరేటర్ సోదా కిరణ్ స్వామి, పున్నం మురళి, నరసయ్య, బి. రమేష్ బాబు,సిద్ధు,నందన స్వాములు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక బోర్డు డబ్బులు వారికే ఖర్చు చేయాలి

-కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్పులు ఇవ్వాలి

-60ఏండ్లు నిండిన వారికి రూ.5వేల పెన్షన్ ఇవ్వాలి

సిడబ్ల్యూఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకర కోటంరాజు

నవతెలంగాణ నయీంనగర్

రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో జమ అయ్యే ప్రతి పైసా భవన నిర్మాణ కార్మికుల కష్టం ద్వారా జమ అవుతుందని, ఆ డబ్బులను కార్మికులకే ఖర్చు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇతర పథకాలకు ఆ డబ్బులను దారి మళ్లించొద్దని యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిడబ్ల్యూఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకర కోటం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హనుమకొండలోని రాంనగర్ సుందరయ్య భవనంలో గురువారం యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, (సిఐటియు అనుబంధం) హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్ల అశోక్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కోటం రాజు హాజరై మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయాల్సిన సంక్షేమ బోర్డు నిధులను రూ.1005కోట్లు కరోనాకాలంలో దారి మళ్లించారని ఆరోపించారు.మరో వెయ్యి కోట్ల రూపాయలను ఇతర పథకాలకు మళ్లించి, అసలు భవన నిర్మాణ కార్మికులకు ఖర్చు చేయకుండా ద్రోహం చేసిందని విమర్శించారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కార్మికులకు ఆరోగ్య పరీక్షల పేరుతో రూ.300కోట్లకు పైగా దుబారా ఖర్చు చేసిందని విమర్శించారు. నిర్మాణ రంగంలోకి కార్పొరేట్ కంపెనీలను అనుమతించడం వలన భవన నిర్మాణ కార్మికులకు చేతినిండా పని లేకుండా పోతుందని ఆందోళన



వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికులకు పని దొరకక పస్తులుంటున్నారని, ప్రభుత్వం ద్వారా నిర్మించే అన్ని రకాల నిర్మాణ పనులను భవన నిర్మాణ కార్మికుల చేత నిర్మించాలని డిమాండ్ చేశారు. నేటికీ తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో 1400 కోట్ల రూపాయలు ఉన్నాయని, వాటి ద్వారా, రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ల ఇవ్వాలని, 60ఏండ్లు నిండిన కార్మికులకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మిక అడ్డాలలో షెడ్లు, మంచినీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి టి ఉప్పలయ్య, జిల్లా అధ్యక్షులు బానోతు వెంకన్న,జిల్లా కోశాధికారి రాస మల్ల వెంకటేష్, ఉపాధ్యక్షులు వల్లెపు లింగమూర్తి, బండ్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు కూస రాజేష్, ఆలకుంట యాకయ్య, నల్ల సూర్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు ఆలకుంట మల్లయ్య, వల్లెపు రాజు, బట్టు రాజు, అర్షం సుధాకర్ పాల్గొన్నారు.

నగరంలోని డివిజన్ల అభివృద్ధే లక్ష్యం

పశ్చిమ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

56వ డివిజన్‌లో సీసీరోడ్డు, డ్రైనేజీకి శంకుస్థాపన

నవతెలంగాణ-నయీంనగర్

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ల అభివృద్ధే తన లక్ష్యంగా పని చేస్తున్నానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. గురువారం 56డివిజన్‌లో స్మార్ట్ సిటీ పనుల్లో భాగంగా రూ.2కోట్ల20లక్షల వ్యయంతో నిర్మించిన జవహర్‌నగర్ నూతనంగా బ్రిడ్జిని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపన చేశారు. సాధారణ నిధులు రూ.16లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజీలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్ల మాదిరిగా సాగుతున్నాయని అన్నారు. త్వరలో అర్హులకు రేషన్ కార్డులను, డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డులు అందిచేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని వెల్లడించారు. దశల వారీగా అన్ని డివిజన్లలో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని, రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీవాసులు ప్రభుత్వానికి సంహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్, డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, ఏఎంసీ డైరెక్టర్ కందుకూరి పూర్ణచందర్, జవహర్‌నగర్ కాలనీ అధ్యక్షుడు సోమయ్య, డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ



నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : మండలంలోని గ్రేటర్ వరంగల్ పరిధిలోని 65వ డివిజన్ దేవన్నపేట ఎస్సీ కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు.అనంతరం దేవన్నపేట జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఎస్‌డిఎఫ్ నిధులు రూ.4లక్షల60వేల వ్యయంతో నిర్మించిన మరుగుదొడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామంలో ఆరుగురు లబ్దిదారులకు సుమారు రూ.2లక్షల13వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో హసన్‌పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి, స్థానిక కార్పొరేటర్ దివ్యరాణి, డివిజన్ అధ్యక్షుడు రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీపతి మల్లేశం, పవన్ కళ్యాణ్, భాస్కర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నా

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

ముగిసిన గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ స్పోర్ట్స్‌మీట్

- ప్రెస్‌క్లబ్‌లో కాంపౌండ్‌వాల్ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు తాను కట్టుబడి ఉన్నానని, నిరంతరం అందరికీ అందుబాటులో ఉండి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన స్పోర్ట్స్‌మీట్ 2024 ముగింపు కార్యక్రమం గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా నాయిని రాజేందర్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, మాజీ మేయర్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ హాజరయ్యారు. అనంతరం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టులు సమాజ అభ్యున్నతికి పాటుపడాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా సమాజంలో జరుగుతున్న లోటుపాట్లను సరిదిద్దేందుకు నిరంతరం పని చేస్తుందని తెలిపారు. అన్ని రంగాలతో పాటు మీడియాలో కూడా ఒక్కోసారి వింత పోకడలు చూస్తున్నామని.. అలాంటి వాటిని సరిదిద్దుకుంటూ ముందుకెళ్లడమే ప్రస్తుతం మన ముందున్న కర్తవ్యం అన్నారు. తాను 30ఏళ్లుగా రాజకీయాల్లో రాణిస్తున్నానంటే అందుకు జర్నలిస్టుల సహకారం సంపూర్ణంగా ఉండటమే కారణమని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ.. తాను మేయర్‌గా ఉన్న సమయంలో జర్నలిస్టులకు సొంత ఇంటి కలను నిజం చేసేందుకు ప్రకాష్‌రెడ్డిపేటలో ఇందిరమ్మ కాలనీ పేరిట ఒక కాలనీని ఏర్పాటు చేసి అందులో ఆ రోజుకు వర్కింగ్‌లో ఉన్న



జర్నలిస్టులందరికీ బీపీఎల్ కింద ఇంటి స్థలాన్ని అందించామని తెలిపారు.ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ... ప్రెస్‌క్లబ్ అభివృద్ధి పనులు కొనసాగుతూనే ఉంటాయని.. క్లబ్ ప్రహరీ గోడకు రూ.10లక్షల రూపాయలు కేటాయించి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కాజీపేట మీడియా పాయింటుకు సొంత భవన నిర్మాణం కోసం 500గజాల స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణానికి సాయం అందించాలని, జర్నలిస్టుల చిరకాల కోరిక సొంతింటి స్థలం అందించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే నాయినికి విజ్ఞప్తి చేశారు. స్పోర్ట్స్‌మీట్‌లో విజేతలకు బహుమతుల ప్రదాన చేశారు.కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, టియుడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీ.ఆర్.లెనిన్, టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, టియుడబ్ల్యూజె హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, మండ రాజేష్‌గౌడ్, మాజీ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పివి మదన్‌మోహన్, పిన్నా శివకుమార్, గడ్డం కేశవమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

మహోజ్వాల పోరాట చరిత్ర సీపీఐ సొంతం

ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దేశ స్వాతంత్రంకోసం బలిదానాలు చేసి అనేక పోరాటాలు నిర్వహించిన పార్టీ, త్యాగాలకు నిలయమైంది సిపిఐ మాత్రమేనని ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని జిల్లా కార్యాలయంలో పార్టీ శత వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెండా ఆవిష్కరించి మాట్లాడారు. అంతరాలు లేని సమాజం కోసం పేదవాడి రాజ్యం రావాలని, కులాలకు, మతాలకతీతంగా సమసమాజ స్థాపన కోసం నిత్యం ప్రజల చైతన్యం చేస్తున్న పార్టీ సీపీఐ అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన భూ పోరాటాల్లో లక్షలాది మంది పాల్గొన్న చరిత్ర ఉందని తెలిపారు. తెలంగాణ రైతంగ సాయుధ పూట చరిత్రను నేటి తరానికి అందించేందుకు పాఠ్యాంశాలలో చరిత్ర చేర్చాలని, నాటి అమరుల స్ఫూర్తి తీసుకొని నేటి సమాజంలో జరుగుతున్న అన్యాయంపై, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు కార్యకర్తలు, నాయకులు ప్రశ్నించే గొంతుగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, మాజీ జిల్లా కార్యదర్శి కరుణాకర్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు మునగాల బిక్షపతి, కర్రే లక్ష్మణ్, భాషబోయిన సంతోష్, యెషబోయిన శ్రీనివాస్, బత్తిని సదానందం, శంకర్ నాయక్, కొట్టెపాక రవి, కొట్టే వెంకటేష్, గుంటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



శాయంపేట : దేశంలో వందేళ్ల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని, సిపిఐది సమరశీల పోరాటాల, త్యాగల మహోజ్వల చరిత్రని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి కొనియాడారు. గురువారం మండలంలోని పెద్దకోడెపాకలో రెవెన్యూ శివారు పరిధిలోని గుడిసెల ప్రాంతంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షపతి జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి బత్తిని సదానందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి అనుకారి అశోక్, నాయకులు గుంటి రాజేందర్, వొల్లాల రమేష్, ఎండీ అంకుశావలీ, పుట్ట కళావతి, బోగి రమాదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆత్మకూరులో ఈజీఎస్ సామాజిక తనిఖీ

నవతెలంగాణ-ఆత్మకూరు

16వ విడత సామాజిక తనిఖీలో భాగంగా ఆత్మకూర్ గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన ఎంజీఎన్ఆర్ఇఎస్ ఉపాధి హామీ పథకం పనులపై 2023-24 ఆర్థిక సంవత్సరంలో సోషల్ ఆడిట్ టీం వారు క్షేత్రస్థాయిలో పనులను గురువారం పరిశీలించారు.ఈ పరిశీలనలో చేపట్టబడిన పనులు, చెల్లించిన మొత్తం, ఉపాధిహామీ కూలీల వివరాలను గ్రామసభలో ప్రవేశపెట్టారు. నూతనంగా 20మంది కుటుంబాలకు కొత్త జాబ్‌కార్డుల కోసం గ్రామసభలో దరఖాస్తు చేసుకుని ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి,ఏపీఓ రాజిరెడ్డి, ఎస్ఆర్పీ రమేష్, డీఆర్పి రాజ్ కుమార్, పంచాయతీ సెక్రటరీ శ్వేత, వీఆర్పీలు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు 'దొమ్మాటి' పరామర్శ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని వరికోల్ గ్రామంలో దొగ్గెల కేశమ్మ, దొగ్గెల సవిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య పరామర్శించారు. అనంతరం ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో దొమ్మాటి సాంబయ్య వెంట నడికూడ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మలహాల్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల చిన్ని, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాడి ప్రతాప్‌రెడ్డి, బొల్లె బిక్షపతి, గ్రామ కాంగ్రెస్ నాయకులు సురేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి దొగ్గెల వినయ్, గ్రామ, మండల నాయకులు అశోక్, వంశీ, రాజు, గాంధీ తదితరులు పాల్గొన్నారు.



దగ్గు విజేందర్‌రావుకు లింగాల తిరుపతి పరామర్శ

నవతెలంగాణ-నడికూడ

బీజేపీ సీనియర్ నాయకులు దగ్గు విజేందర్‌రావు తల్లి దగ్గు లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. గురువారం బీఆర్ఎస్ నడికూడ మండల అధికార ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమితి మండల కన్వీనర్ లింగాల తిరుపతి విజేందర్‌రావు ఇంటికి వెళ్లి లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం దగ్గు విజేందర్‌రావును పరామర్శించారు. ఆయన వెంట నాయకులు పాలడుగుల కుమారస్వామి, పేర్వాల రమేష్, సంతోష్, పగడాల చిరంజీవి తదితరులు ఉన్నారు.

నేటి నుండి 'పందిళ్ల' స్మారక నాటకోత్సవాలు

నవతెలంగాణ -హసన్‌పర్తి

నేటి నుండి నాలుగు రోజుల పాటు హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం భీమారంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో పందిళ్ల శేఖర్ బాబు నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నాటకోత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆకుల సదానందం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, సంగీత నాటక అకాడమీ,చలన చిత్రాభివృద్ధి సంస్థ వారి సౌజన్యంతో ఈ నాటికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 27న మొదటి రోజు అయ్యప్ప పద్య నాటికలు, 28న విజయానిరుద్ధం, 29న వసంత రాజీయం, డిసెంబర్ 30 చివరి రోజున మహారాణి రుద్రమదేవి పద్య నాటకం ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరవుతారని ప్రధాన కార్యదర్శి సదానందం తెలిపారు.



నూతన వధూవరులకు మాజీ జెడ్పీటీసీ ఆశీర్వాదం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన పాండవుల శంకర్-పద్మ దంపతుల కూతురు హారిక కార్తీక్ వివాహం, నేరేడుపల్లె గ్రామంలో ముస్కుల నరసయ్య-స్వరూప దంపతుల కుమార్తె శ్రావణి రాజేందర్ వివాహం గురువారం జరిగింది. ఈ వివాహ వేడుకలకు మాజీ జెడ్పిటిసి వంగాల రమాదేవి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట మాజీ సర్పంచ్ జనగాం మంజుల, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్‌గౌస్, నాయకులు రాకేష్ పాల్గొన్నారు.

నూతన వధూవరులకు 'నాగుర్ల' ఆశీర్వాదం

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు మురాల సుజాత సుధాకర్‌రావు కుమార్తె ప్రత్యూష-నితిన్ సాయికృష్ణ వివాహ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమో చన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నాగుర్ల వెంట నాయకులు మనోహర్ రావు, కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జయశంకర్
భూపాలపల్లి-ములుగు
శుక్రవారం డిసెంబర్ 27, 2024

లైంగికదాడి కేసులో నిందితుడి అరెస్ట్



నవతెలంగాణ-మహదేవపూర్

పలిమెల మండలంలో లైంగికదాడి కేసులో నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా జెడ్జి రిమాండ్‌కు తరలించినట్టు మహాదేవపూర్ సీఐ రామచంద్రరావు తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సర్వాయిపేట గ్రామంలో జరిగిన లైంగికదాడి కేసులో బాధితురాలి ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై తమాషారెడ్డి కేసు నమోదు చేసుకుని నిందితుడు రాజ సమ్మయ్యను అరెస్టు చేశాడు. తగు చర్యకు భూపాలపల్లి కోర్టులో ప్రవేశపెట్టగా రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

రేపటినుండి నాలుగు రోజులపాటు తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలు నిలిపివేత

- సూరారం బ్రాంచ్ మేనేజర్ జి శ్రీనివాస్

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని సూరారం తెలంగాణ గ్రామీణ బ్యాంకులో సేవలు ఈనెల 28 నుండి 31 వరకు నాలుగు రోజుల పాటు నిలిపివేయడం జరుగుతుందని బ్యాంకు మేనేజర్ జి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకులు తెలంగాణ రాష్ట్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం సందర్భంగా ఆన్లైన్ బ్యాంకింగ్ సేవలు, యూపీఐ ఏటీఎం బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ తదితర సేవలు ఈనెల 28 నుండి 31 వరకు అందుబాటులో ఉండవని పేర్కొన్నారు. ఖాతాదారులు గమనించి బ్యాంక్ సిబ్బందికి సహకరించాలని కోరారు. తిరిగి జనవరి 1నుండి యథావిధిగా బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.



ఘనంగా అయ్యప్ప మహా మండల పడిపూజ

- పడి వెలిగించిన ఎమ్మెల్యే దంపతులు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీ చతుర్రూప అయ్యప్ప ఆలయంలో గురువారం అయ్యప్ప మహా మండల పడిపూజ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దంపతులు హాజరై పూజా తంతును ఆలయ ప్రధాన అర్చకులు కష్ణమాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. విశిష్ట అతిథిగా గురుస్వామి బ్రహ్మశ్రీ డాక్టర్ చంద్రమౌళిశర్మ హాజరై ప్రసంగించారు. శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. అనంతరం ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి వచ్చే ఏడాది వరకు అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లట్ట రాజబాబు, మాజీ అధ్యక్షులు బండారి రమేష్, రత్నం శివారెడ్డి, కోరె కుమారస్వామి, ఆకుల మహేందర్, సురిమిళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




యూటీఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా నక్క తిరుపతి

- ప్రధాన కార్యదర్శిగా కొత్త కుమారస్వామి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

టీఎస్‌యూటీఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా నక్క తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా కొత్త కుమారస్వామిని ఎన్నుకున్నారు. గురువారం భూపాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ ఎన్నికల అధికారిగా మల్లారెడ్డి పాల్గొని భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా నక్క తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా కొత్త కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా తోట రమ మార్త రాజేందర్, కోశాధికారిగా తిరుపతయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నక్క తిరుపతి మాట్లాడుతూ... పీఆర్సీ ని తక్షణమే అమలు చేయాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి కొత్త కుమారస్వామి మాట్లాడుతూ... 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని అన్నారు. లేదంటే మినిమం టైం స్కేల్ ఇప్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర బాధ్యులు గొప్ప సమ్మారావు పాల్గొన్నారు.

టీఎస్‌యూఈఈయూ జెన్కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మల్లయ్య

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కాకతీయ థర్మల్ విద్యుత్తు కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న చిలివేరు మల్లయ్య టీఎస్‌యూఈఈయూ జెన్కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా కె కిరణ్‌ను ఎన్నుకున్నట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె ఈశ్వరరావు తెలిపారు. కెటిపిపిలో పనిచేస్తున్న వారిద్దరి సేవలను గుర్తించి కెటిపిపి నుండి రాష్ట్ర కమిటీలోకి తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జెన్కో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామన్నారు. కేటీపీపీతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జెన్కో ఉద్యోగుల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తామని, వారి హక్కులు సాధించుకునే వరకు వారికి అందుబాటులో ఉంటామన్నారు.



భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్ పూజలు

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో గురువారం భూపాలపల్లి సీఐ దొమ్మాటి నరేష్‌కుమార్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించారు. పూజా కార్యక్రమాల అనంతరం సీఐ నరేష్ కుమార్‌గౌడ్‌ను అర్చకులు నాగరాజు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



నీలమ్మకు మంత్రి శ్రీధర్‌బాబు పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని గాదంపల్లి గ్రామానికి చెందిన మండల నిలమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలుకొని పరామర్శించారు. అధైర్య పడొద్దు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ రాష్ట్ర చైర్మన్ ప్రలాస్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, కాంగ్రెస్ ఎస్సిసెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, కాంగ్రెస్ నాయకులు బండారి నర్సింగ్‌రావు, చీమల సందీప్, విలాస్‌రావు, మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ, నర్సన్న, సుధాకర్‌రావు, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్యాం, సుమన్, మంత్రి రాజ సమ్మయ్య, సతీష్, రాజేష్, కుమార్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె @ 17వ రోజు

స్పందించని ప్రభుత్వం.. పోరాటాలు ఉధృతం చేసేందుకు సిద్ధం !

నవతెలంగాణ - ములుగు

విద్యాశాఖలో కీలకంగా వ్యవహరిస్తూ 20సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు సమ్మెబాట పట్టిన విషయం విధితమే. ఈనెల 5వ తేదీ నుంచి రిలే దీక్షలను మండల స్థాయిలో జిల్లాస్థాయిలో నిర్వహించారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో ఎస్ఎస్ఏ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అధికారులకు నోటీసులు అందించి ఈనెల 10వ తేదీ నుండి వినూతన్న రీతిలో నిరవధిక సమ్మెకు దిగారు. 17 రోజులవుతున్నా ప్రభుత్వం స్పందించట్లేదు. దీంతో మండలం, జిల్లాస్థాయి కార్యాలయాల్లో పలు కార్యకలాపాలు కుంటుపడే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే వారు



పోరాటాలు ఉధృతం చేసేందుకు సన్నద్ధమవుతున్నట్టు తెలుపుతున్నారు.

ములుగు జిల్లా వ్యాప్తంగా 9మండలాలు ఉండగా జిల్లా విద్యాశాఖలోని 13 విభాగాల్లో సమగ్ర శిక్ష ఉద్యోగులు సేవలందిస్తున్నారు. యూఆర్ఎస్, కేజీబీవీ పాఠశాలల్లో స్పెషల్ ఆఫీసర్లు, పీజీ సీఆర్టీ, సీఆర్టీ, ఏఎన్ఎం లు, అకౌంటెంట్లు, నాన్ టీచింగ్ స్టాఫ్, మండల స్థాయిలో ఎంఆర్సీల్లో, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు మెసెంజర్లు, భవిత కేంద్రాల్లో ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్, కేర్ గివింగ్ సిబ్బంది, సీఆర్పీలు, పార్ట్ ఇన్స్ట్రక్టర్లు, మోడల్ స్కూల్స్ హాస్టల్ నాన్ టీచింగ్ మొత్తం 307మంది కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. వీరు సమ్మెబాట పట్టడంతో వారు అందించే సేవలు కుంటుపడుతున్న పరిస్థితి. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీ కరించి పేస్కేల్ వర్తింప చేయాలని, ప్రతి ఉద్యోగికి రూ.20లక్షల జీవిత బీమా చేయాలని, ఆరోగ్య బీమా రూ.10 లక్షల సౌకర్యం కల్పించాలని, మహిళలకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని, 61ఏండ్లు నిండిన ఉద్యోగులకు రూ.20లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని, సమగ్ర శిక్షా పీటీఐలకు 12 నెలల వేతనం ఇవ్వాలని, తదితర డిమాండ్లు నెరవేర్చాలని ఎస్ఎస్ఏ ఉద్యోగులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ప్రభుత్వాలు, పాలకులు మారినా మా బతుకులు మారడం లేదు. గత సంవత్సరం హనుమకొండ ఏకశిలా పార్కు వద్ద ధర్నా శిబిరాన్ని సందర్శించిన నాటి టీపీసీసీ అధ్యక్షులు నేటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలి. రాష్ట్రంలో విద్యావ్యవస్థకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి సమగ్ర శిక్షా ఉద్యోగస్తులను ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలి. విధి నిర్వహణలో ఉంటూ రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియా, పదవీ విరమణ పొందుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగస్తులకు రూ.25లక్షల బెనిఫిట్స్ ఇవ్వాలి.



-మహమ్మద్ ఫెరోజ్, ఏపీఓ, ములుగు జిల్లా విద్యాశాఖ కార్యాలయం

మా డిమాండ్లు పరిష్కరించాలి

20 సంవత్సరాలుగా సమగ్ర శిక్షా విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్‌లు తక్షణమే పరిష్కరించాలి. సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, జీవిత బీమా, ఆరోగ్య బీమా అందించాలి. ఉద్యోగుల రీ-ఎంగేజ్ విధానాన్ని రద్దు చేయాలి.



- చల్లా భాస్కర్‌రెడ్డి, జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షులు

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

సమగ్ర శిక్షా ఉద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ అమలు చేయాలి. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా... కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేయడం లేదు. హర్యానాతోపాటు పలు రాష్ట్రాల్లో సమగ్రశిక్షా ఉద్యోగులకు పే స్కేల్‌తో పాటుగా రెగ్యులర్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.



-కుమార్ పాద్య, జేఏసీ ములుగు జిల్లా కోశాధికారి

తక్షణమే రెగ్యులర్ చేయాలి

కేజీబీవీ లల్లో ప్రభుత్వ ఉద్యోగాల వలె అహర్నిశలు కష్టపడుతూ విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి చెందడానికి తోడ్పడుతున్న మమ్మల్ని ప్రభుత్వాలు శ్రమ దోపిడికి గురి చేస్తూ చాలీ చాలని వేతనాలతో మా జీవి తాలను గడపడం భారం అవుతుంది. తక్షణమే రెగ్యులర్ చేసి మా జీవితాల్లో వెలుగు నింపాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాము.



-భానోత్ రాజేశ్వరి, సీఆర్టీ, ములుగు కేజీబీవీ

మమ్మల్ని రెగ్యులర్ చేయాలి

హిమాచల్‌ప్రదేశ్, హర్యానా, పంజాబ్, ఢిల్లీ, అస్సాం తదితర రాష్ట్రాలలో పే స్కేల్ ఇచ్చి రెగ్యులర్ చేశారు. అదేమాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి. విద్యార్థుల సర్వతోముఖాభివద్ధి కోసం తోడ్పడుతున్న మమ్మల్ని తక్షణమే విద్యాశాఖలో విలీనం చేసి ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే బెనిఫిట్స్ అన్ని వర్తింపచేయాలి.



-నాంపల్లి చిరంజీవి, సీఆర్పీ, దేవగిరిపట్నం కాంప్లెక్స్

పోడు పట్టాల కోసం 27న భారీ ధర్నా

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

సుదీర్ఘకాలంగా సాగులో ఉన్న పోడు రైతులందరికీ భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని ఈనెల 27న మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు భారీ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో గుండు రామస్వామి అధ్యక్షతన జరిగిన రైతుల సమావేశంలో తుమ్మల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో వేలాదిమంది రైతులకు పట్టా



లు లేక రైతుబంధు రాక ప్రభుత్వ పథకాలు వర్తించక ఇబ్బందులు పడుతూ వ్యవసాయం చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ధరణి పేరుతో కాస్తు కాలం తీసివేయడం వల్ల రైతుల పరిస్థితి అడకత్తెరలో పోకచిక్కలాగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు రైతులకు న్యాయం చేస్తానని పోడు భూములకు పట్టా ఇస్తానని పేర్కొన్నారని అన్నారు. అసెంబ్లీలో మంత్రి సీతక్క మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుబంధు గుట్టలకు పనికిరాని భూములకు ఇచ్చిందని అసెంబ్లీలో పేర్కొన్నారు రాష్ట్రంలో కైలు రైతులకు, అనేకమంది పేదలకు వర్తించలేదని భూభారతి చట్టంలో అందరికీ న్యాయం చేస్తానన్నారు. ప్రభుత్వం పేర్కొన్న విధంగా పేద రైతులకు పట్టాలు ఇవ్వాలని, అలాగే పోడు రైతులకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. నేడు నిర్వహించే ధర్నాలో పార్టీలకతీతంగా అధిక సంఖ్యలో రైతులు వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు కాప కోటేశ్వరరావు, గుండు లెనిన్ నిమ్మల బిక్షం, సోలిపురం రాజు, వెంకన్న, నర్సయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న ఆలయంపై రాజకీయమా ?

- భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అసంపూర్తిగా ఉన్న ఆలయంపై రాజకీయం తగదని ఆలయం పూర్తిచేసిన తక్షణమే టీటీడీకి లేదా ఎండోమెంట్ వారికి అప్పగించడానికి సిద్ధంగా ఉన్నామని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం భూపాలపల్లి మంజూరునగర్‌లో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలయ ధర్మకర్త, చైర్మన్ గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ... భూపాలపల్లి, మంజూరు నగర్‌లో లోక కళ్యాణం, సందర్శకుల దర్శనార్థం సంవత్సరకాలం లోనే వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించి, మూల విరాట్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ప్రతిష్టించుకున్నామన్నారు. తిరుమల తిరుపతి మాదిరిగా ని



రంతరం అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఆలయంలో రాజ గోపురం, ఉత్తర ద్వారం, యాగశాల, ప్రహరీ, పాకశాల నిర్మాణం పనులు చేయాల్సి ఉందని, ఇప్పటికే కొంత మెటీరియల్ వచ్చిందని అన్నారు. వేరే ఆలయం వద్ద నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో ఇక్కడి ఆలయ నిర్మాణ శిల్పులు అక్కడికి వెళ్ళడం జరిగిందని అన్నారు. మళ్ళీ సంక్రాంతి వరకు మిగిలిన నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తి చేసేందుకు కొంచెం సమయం పడుతుందని అన్నారు. ఈ ఆలయాన్ని ఎండోమెంట్‌కు అప్పగించాలని స్థానిక ఎమ్మెల్యే సదరు అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తెలిసిందని అన్నారు. పనులు పూర్తయిన తర్వాత తిరుమల తిరుపతి దేవస్థానం వారికి ఆలయ నిర్వహణ బాధ్యతలు అప్పగించే ఆలోచన ఉందని అన్నారు. ఒకవేల కుదరకపోతే ఎండోమెంట్ కే అప్పగిస్తామన్నారు. ఆలయం పూర్తయ్యేంత వరకు కొంత సమయం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అర్బన్ అధ్య క్షులు కటకం జనార్దన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, బీఆర్ఎస్ కౌన్సిలర్లు బిక్కం రవీందర్, ఎడ్ల మౌనిక, ముంజంపల్లి మురళీధర్, బద్ది సమ్మయ్య. పార్టీ నాయకులు సేగ్గం సిద్దు, గడ్డం కుమార్, పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మందాల విద్యాసాగర్ రెడ్డి, నలికేటి సతీష్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు బేతోజు వజ్రమని, తదితరులు పాల్గొన్నారు.



కనీస వేతనం రూ.18000 ఇవ్వాలి

- సీఐటీయూ మండల అధ్యక్షుడు ఉపేంద్ర చారి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఆశ కార్యకర్తలకు పని భారం తగ్గించడంతోపాటు కనీస వేతనం రూ.18000 ఇవ్వాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు ముమ్మిడి ఉపేంద్ర చారి డిమాండ్ చేశారు. మండలంలోని పస్రా సీఐటీయూ కార్యాలయంలో గురువారం ఆశాల సంఘం అధ్యక్షురాలు అర్రెం కనకలక్ష్మి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉపేంద్రచారి హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా కార్యకర్తలతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. కరోనా సమయంలో ఆశ కార్యకర్తలు చేసిన సేవలను ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిందని తెలిపారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఆశా కార్యకర్తలను గుర్తించి సరైన వేతనాలు ప్రమోషన్ ఇవ్వడంలో విఫలం చెందిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం సర్వేల పేరుతో రకరకాల పనులు అప్పగిస్తూ వారిపై పని భారం పెంచిందని, అందుకనుగునంగా వేతనాలు చెల్లించడం లేదని విమర్శించారు. వేతనాలు పెంచి పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఆశ కార్యకర్తల రాష్ట్రవ్యాప్త చైతన్య యాత్ర నేడు ములుగు డీఎల్ ఆర్ గార్డెన్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ ఉంటుందని తెలిపారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ హాజరవుతున్నారని, మండలంలోని ఆశా కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ మండల కార్యదర్శి జిట్టబోయిన రమేష్ ఉపాధ్యక్షురాలు చెన్న చంద్రకళ, సహాయ కార్యదర్శి ఏనుగు మాధవి. ఆశా కార్యకర్తలు బత్తుల రమణమ్మ, అంబాల కోమల, మసిక రాధిక, శ్యామల, రజిత, సుభద్ర, రాధ, చంద్రకళ ,తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ ఏపీఓ భీమ్‌రావ్ మృతి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



మండల కేంద్రంలోని సమగ్ర గిరిజనాభివద్ధి సంస్థ(ఐటీడీఏ)లో ఏపీఓ (జనరల్) కనక బీమ్‌రావు (56) బుధవారం రాత్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆసీఫబాద్ జిల్లాలోని వాంకిడి మం డలం బాంబర గ్రామానికి చెందిన బీమ్‌రావు ఆగస్టు 1న ఐటీడీఏ ఏపీఓగా విధులు చేప ట్టారు. బీమ్‌రావు కొద్ది రోజుల నుంచి అనారోగ్యానికి గురై పరిస్థితి విషమిం చి మృతిచెందారు. విధుల్లో చేరిన అనతి కాలంలోనే ఏపీఓ మరణించడంతో తోటి అధికారులు, సిబ్బంది దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్రాతోపాటు ఉద్యోగులు నివాళి అర్పించారు.

ఐటీడీఏ అటెండర్ మృతి

నవతెలంగాణ-తాడ్వాయి/ఏటూరునాగారం ఐటీడీఏ



ఏటూరునాగారం ఐటీడీఏలోని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన మోకాళ్ళ లక్ష్మి (60) అనారోగ్యంతో గురువారం మృతిచెందింది. ఐటీడీఏలో 20ఏండ్లుగా పర్మనెంట్ ఉద్యోగిగా పనిచేస్తున్న ఆమె అనారోగ్యంతో మృతి చెందడంతో తోటి ఉద్యోగులు, ఆదివాసి సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల మండల నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాడ్వాయిలో జరిగిన అంత్య క్రియలకు తోటి ఉద్యోగులు హాజరై సంతాపం వ్యక్తం చేశారు. కాగా, మోకాళ్ళ లక్ష్మి రిటైర్మెంట్ ఇంకా మూడు నెలలే ఉంది.



రోడ్లు ఊడ్చి సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ - ములుగు

సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మెలో భాగంగా రోజుకో రకంగా నిరసన చేపడుతున్నారు. గురువారం 17వ రోజు నిరవధిక సమ్మె కార్యక్రమంలో భాగంగా స్వఛతా సేవ పేరిట కలెక్టరేట్ మార్గంతో పాటుగా పోస్ట్ ఆఫీస్ కూడలిని చీపుళ్లతో ఊడ్చి శుభ్రం చేశారు. తమ సర్వీసును క్రమబద్ధీకరించాలని నినాదాలతో హెూరెత్తించారు. 17 రోజులు పూర్తయినప్పటికీ ప్రభుత్వంలో చలనం రాకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. పరీక్షలు సంభవిస్తున్న వేళ విద్యార్థుల భవిష్యత్తును అర్థం చేసుకొని సమగ్ర శిక్షా ఉద్యోగస్తులందరినీ రెగ్యులర్ చేసి వారి జీవితాలతో వెలుగు నింపాలని కోరారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, మహిళ జిల్లా అధ్యక్షులు కే జీవనప్రియ, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, కార్యవర్గ సభ్యులు సుజాత, సమన్వయకర్తలు రాజేశ్వరి, స్పెషల్ ఆఫీసర్లు జయ వసంతలక్ష్మి, అశ్విని, సుజాత, అరుణ, భాగ్యలక్ష్మి, పుష్పనీల, ప్రవీణ్, రమణి, రమేష్, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి భూమి పూజ

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి విశ్వబ్రాహ్మణులు భూమి పూజ ఘణంగా నిర్వహిచారు. గురువారం విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు ఎలకతుర్తి రాజన్న ఆధ్వర్యంలో కొత్త పోలీస్ స్టేషన్ పక్కన విశ్వబ్రాహ్మణుడి నూతన ఆలయ నిర్మాణ పనులకు అంకురార్పణ చేశారు. జిల్లాలోని విశ్వబ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వేద పండితులు ఆలయ ప్రథమ పూజ చేశారు. అనంతరం రాజన్న మాట్లాడుతూ ఆలయాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. ఆలయ నిర్మాణానికి విశ్వబ్రాహ్మణులు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బస్వోజు మహేష్, కడివెండి వీరాచారి, కాగితపు శ్రీనివాస్, రేసోజు శ్రీదర్, రేసోజు జ్ఞానేశ్వర్, రాపాక రమేష్, శ్రీలమంతుల నర్సింహచారి, మొగులోజు రమేష్, కందోజు భవన్ నారయణ రుద్రోజు ఆనంద్, రుద్రోజు వంశీ, రమేష్ ఎలకతుర్తి శంకర్ తదితరులు పాల్గోన్నారు.

శ్రీముకుంద ఇందన గ్యాస్ ఏజెన్సీనీ వినియోగించుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

నూతనంగా ప్రారంభించిన శ్రీ ముకుంద ఇంధన గ్యాస్ ఏజెన్సీ సేవలను మండల ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని పసర గ్రామంలో శ్రీ ముకుంద ఇంధన గ్యాస్ ఏజెన్సీని ప్రారంభించి మాట్లాడారు. గ్యాస్ అవసరం ఇప్పుడు ప్రతి ఇంటికి ఉందని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం వారి వినియోగాన్ని బట్టి 500 రూపాయలకే సబ్సిడీపై గ్యాస్ అందిస్తోందని అన్నారు. ప్రతి ఇంటికి నూతన గ్యాస్ కనెక్షన్ రూ.3500/- కే సిలిండర్, రెగ్యులేటర్, సురక్ష పైపులు అందించనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, సీనియర్ నాయకులు సూరపనేని సాయిబాబు, పెండెం శ్రీకాంత్, జంపాల చంద్రశేఖర్, చింత క్రాంతి, గొంది కిరణ్, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, పంగ శ్రీను, పత్తిరి మధు తదితర నాయకులు పాల్గొన్నారు.





ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి
- సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతు

నవతెలంగాణ-జనగామ

సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు తాడూరు రమేష్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె గురువారం నాటికి 17వ రోజుకు చేరుకుంది. ఈసమ్మెకు మద్దతుగా సీపీఐ(ఎం) పార్టీ పక్షాన మోకు కనకా రెడ్డి పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మోకు కనక రెడ్డి మాట్లాడుతూ గత 18 సంవత్సరాల నుండి చాలీచాలని వేతనాలతో బడుగు బలహీన వర్గాల అనాథ పిల్లలకు విద్యనందించి సేవలు చేస్తున్న కస్తూరిబా గాంధీ పాఠశాల, యూఆర్ఎస్, ఎంఆర్సీలలోసేవలందిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు అన్నీ కూడా న్యాయమైనవన్నారు. గత ప్రభుత్వం పట్టించుకోనప్పటికీ ప్రభుత్వాలు మారిన బతుకులు మారలేదన్నారు. గత సంవత్సరం ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా హన్మకొండలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు యిర్రి అహల్య, బోట్ల శేఖర్, బూడిద గోపి, జోగు ప్రకాష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధర్మాభిక్షనాయక్, సమగ్ర శిక్ష ఉద్యోగులు దయాకర్‌గౌడ్, అబ్బ సాయిలు, సమ్మయ్య, శ్రవణ్‌కుమార్, కరుణాకర్, రమేష్, నరేష్, ఇందిరా, శ్రీవాణి, అన్నపూర్ణ, సునీత తదితరులు పాల్గొన్నారు.

నేడు జరిగే సీపీఐ(ఎం) బహిరంగ సభకు వేలాదిగా తరలిరండి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బోడ నరేందర్



నవతెలంగాణ-జనగామ:

నేడు (శుక్రవారం) సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభల సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించు భారీ బహిరంగ సభ - ప్రదర్శనలో వేలాది మంది పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జనగామ మండల ప్రధాన కార్యదర్శి బోడ నరేందర్ పిలుపునిచ్చారు. గురువారం జనగామ పట్టణంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశంలో బోడ నరేందర్ పాల్గొని మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు దిక్సూచి సీపీఐ(ఎం)మేనన్నారు. దేశం, రాష్ట్రంలో పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల ప్రజా పోరాటాలను నడుపుతున్న పార్టీ సీపీఐ(ఎం) అన్నారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను గుర్తించి ఆ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అనేక ప్రజా ఉద్యమాలను నడిపామన్నారు. ఇళ్ల స్థలాలు లేని పేదల కోసం భూ పోరాటాలు నడుపుతున్నట్లు తెలిపారు. మూడు సంవత్సరాల నుండి జిల్లాలో నిర్వహించిన ప్రజా పోరాటాలను సమీక్షించుకొని రాబోయే కాలంలో జిల్లా ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టబోయే ఉద్యమాలకు రూపకల్పన చేసినందుకు స్టేషన్ ఘనపూర్‌లో 27, 28తేదీల్లో రెండు రోజులపాటు సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభలు జరగబోతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా 27వ తేదీన స్టేషన్‌ఘన్‌పూర్ గ్రామపంచాయతీ క్రీడా ప్రాంగణం గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈబహిరంగ సభకు ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈబహిరంగ సభలో వేలాదిగా జిల్లా నలుమూలల నుండి పార్టీ శ్రేణులు, అభిమానులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈత సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఉపేందర్. అజ్మీర సురేష్ నాయక్ తేజావత్ ఓద్య యాకన్న తదితరులు పాల్గొన్నారు.

డబుల్ నిర్మాణం పూర్తయ్యేది ఎన్నడు..!

పేదలకు పంచేది ఎప్పుడు..?

శిథిల వ్యవస్థకు చేరుకున్న ఇండ్లు

ఇండ్ల పంపిణీకి ఎదురు చూస్తున్న ఆశావహులు

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సోమన్న



నవతెలంగాణ-పాలకుర్తిరూరల్:

తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండవ సారి అధికారంలోకి వచ్చాక పేద ప్రజలందరకు డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు కట్టివ్వాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇండ్ల నిర్మాణ కార్యక్రమం అపహాస్యం పాలైందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల నాయకులు సోమసత్యం అన్నారు. గురువారం మండలంలోని బొమ్మెర గ్రామంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల నాయకులు సోమసత్యం, మాసం పల్లి నాగయ్య బృందం గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో నిర్మించిన ఇండ్లు కట్టడమే నీటి కుంట ప్రాంతంలో నిర్మాణం చేపట్టారని, వరద వస్తే నేరుగా ఇండ్లలోకి నీరు చేరే విధంగా ఉందని తెలిపారు. .భేష్‌మెంట్ ఏమాత్రం ఎత్తు లేకపోవడమే గాక నిర్మాణాలు అసంపూర్తిగా వదిలేశారు. ఇనుప దర్వాజాలు, కిటికీలు తుప్పు పట్టి పోతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు . ఇండ్ల చుట్టూ సర్కార్ తుమ్మ కంప, ముండ్ల పొదలు అల్లుకున్నాయని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి అసంపూర్తి నిర్మాణాలుగా ఉన్న ఇండ్లను పూర్తి చేసి అర్హులైన పేదలందరికీ పంచాలని వారు డిమాండ్ చేశారు. లేనిఎడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్ల విషయంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఒగ్గుల కొమురయ్య, యాకయ్య, లక్ష్మణ్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ నాయకునికి కొమ్మూరి పరామర్శ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ సర్వాల నర్సింగ్ రావు సతీమణి సర్వాల లలిత మరణించగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి బుధవారం పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్, డాక్టర్ రాజమౌళి, జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, ఎస్సీ జిల్లా అధ్యక్షులు గనిపాక మహేందర్, ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ మిద్దెపాక సిద్దులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా కృష్ణ స్వామి, వంగాల మల్లారెడ్డి, మేడ శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు చారగొండ కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సుధాకర్, తోట సిద్దులు లక్ష్మారెడ్డి ,జక్కుల వేణు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రకాష్ యాదవ్, పృథ్వీ, రఘు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

నిజాన్ని నిర్భయంగా రాసేదే నవతెలంగాణ పత్రిక

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బచ్చన్నపేట



నిజాన్ని నిర్భయంగా రాసేదే నవతెలంగాణ పత్రిక అని గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తూ ఎస్సై ఎస్కే.హమీద్ అన్నారు. ఈసందర్భంగా నిరంతరం అణగారిన వర్గాల ప్రజలు అసంఘటిత, సంఘటిత రంగ కార్మికులు, రైతులు వ్యవసాయ కూలీలు, సబ్బండ వర్గాల ప్రజలకు నిరంతరం జనస్వరంగా నిలుస్తూ నవతెలంగాణ పత్రిక నడుస్తుందని తెలిపారు. నిరంతరం పేదల బ్రతుకుల గురించి ప్రభుత్వానికి తెలియజేస్తూ కార్మికులు, ఉద్యోగుల హక్కుల గురించి ప్రభుత్వానికి తెలియజేస్తూ అండగా ఉంటుందని చెప్పారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ ప్రభుత్వానికి గుర్తు చేస్తూ పత్రికా రంగంలో తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటుందన్నారు. అనంతరం మండల రిపోర్టర్ బాల సిద్ధులు మాట్లాడుతూ నవతెలంగాణ దినపత్రిక నూతన క్యాలెండర్‌కు ప్రకటనలు ఇచ్చి సహకరించిన ప్రకటన కర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

'సీపీఐ(ఎం)' జనగామ జిల్లా మహాసభలకు సన్నద్ధం..

ఎర్రజెండాలు తోరణాలతో అలంకరణ

ఎరుపుమయంతో ముస్తాబైన స్టేషన్ ఘన్‌పూర్

జిల్లా వ్యాప్తంగా తరలి రానున్న పార్టీ శ్రేణులు

నేడే భారీ బహిరంగ సభ..ప్రదర్శన..

ఉద్యమ పోరాట వేదికగా సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కమ్యూనిస్టు ఉద్యమాల గడ్డ స్టేషన్‌ఘన్‌పూర్ ప్రాంతంలో సీపీఐ(ఎం) జనగామ జిల్లా 3వ మహాసభల నిర్వహణ కోసం ఆ పార్టీ సన్నద్ధమైంది. పార్టీ పిలుపు మేరకు డిసెంబర్ 27, 28 తేదీల్లో సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు ఉత్సాహభరితంగా జరగనున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా సమావేశ మహాసభలు మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో జరిగాయి. పిమ్మట జనగామ జిల్లా ఏర్పాటు అనంతరం సీపీఐ(ఎం) పార్టీ జిల్లా 3వ మహాసభలు స్టేషన్ ఘన్ పూర్ వేదికగా ప్రస్తుతం జరగనున్నాయి. నూతనంగా జనగామ జిల్లా ఏర్పడిన అనంతరం ఎప్పుడు సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు స్టేషన్ ఘన్‌పూర్ వేదికగా ఇంతవరకు జరగలేదు. జిల్లా ఏర్పడినాక తొలిసారిగా సీపీఐ(ఎం) స్టేషన్ ఘనపూర్ ఉద్యమాల గడ్డ ఆతిథ్యమిచ్చేందుకు సిద్ధమైంది. ప్రజాతంత్ర, వామపక్ష భావాజాలం బలంగా ఉన్న ఈప్రాంతంలో జిల్లా మహాసభల నిర్వహణ కోసం ముమ్మరంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈనెల 27, 28 తేదీలలో జరగనున్న నేపథ్యంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర నాయకత్వం ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు.



సీపీఐ(ఎం) బహిరంగ సభకు ముస్తాబు

జిల్లా మహాసభల సందర్భంగా స్టేషన్ ఘన్‌పూర్ వేదికగా భారీ బహిరంగ సభకు ముస్తాబైంది. ఎర్రజెండాలు తోరణాలతో అలంకరింపబడి పట్టణమంతా ఎరుపుమయంగా మారింది. ఉమ్మడి వరంగల్ జిల్లా నలుమూలల నుంచి పార్టీ నాయకులు, సభ్యులు, శ్రేణులు హాజరుకానున్నారు. బహిరంగ సభాస్థలితో పాటుగా, పట్టణ అనుసంధానమైన శివునిపల్లి అంబేద్కర్ చౌరస్తా, ప్రధాన కూడలిలు, స్టేషన్ ఘనపూర్ ప్రధాన జాతీయ రహదారి వెంబడి, శివాజీ విగ్రహం, రైల్వే గేట్ రహదారి ఏరియా అంతటా ఎర్రజెండాలు తోరణాలతో అరుణమయంగా మారింది. జిల్లా మహాసభల నిర్వహణలో స్టేషన్ ఘన్‌పూర్ వేదికగా రెండోసారి జిల్లా మహాసభలు జరుగుతున్న తరుణంలో పార్టీ జిల్లా, మండల కమిటీ సభ్యులు, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు తరలిరానున్నారు..

స్టేషన్‌ఘన్‌పూర్ గడ్డపై 2వసారి

సీపీఐ(ఎం) ఎర్రజెండా పార్టీ జిల్లా మహాసభలు ఓసారి ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభలు, ప్రస్తుతం జరగబోయేది జనగామ జిల్లా ఏర్పాటు అనంతరం 3వసారి మహాసభ స్టేషన్ ఘనపూర్ గడ్డపై జరగనుంది.

స్టేషన్ ఘనపూర్ ఉద్యమాల గడ్డపై మరువని చరిత్ర... సీపీఐ(ఎం) పార్టీ..

స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో ప్రజా పోరాటాల సారథి సీపీఐ(ఎం) పార్టీ మహాసభలు డిసెంబర్ 27, 28- 2024 తేదీల్లో జరగనున్నాయి. 1964 లో సీపీఐ(ఎం) ఏర్పడిన తొలినాళ్ళలో విస్తత సమావేశం కామ్రేడ్ ఏసిరెడ్డి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఇక్కడే జరిగింది. 1972లో కూడా ఇప్పగూడెంలో ప్లీనం జరిగింది. ఎమర్జెన్సీ విధించిన తర్వాత అజ్ఞాతంలో ఉన్న నేతలంతా రహస్యంగా పాల్గొన్నారు. అంతకు కొద్ది రోజుల క్రితమే నక్సలైట్స్ వైపు వెళ్లిన ఇప్పగూడెం ఏరియా కీలక నేతలు అంతా తిరిగి పార్టీలోకి వచ్చారు. ఆర్షనపల్లి వెంకటేశ్వర రావు పార్టీలో కీలక బాధ్యతలకు దూరమైన నేపథ్యంలో కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. కామ్రేడ్ మంతెన నారాయణరెడ్డి జిల్లా కమిటీ సభ్యులయ్యారు. మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో 1986లో సీపీఐ(ఎం) ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభలు జరిగాయి. నాడు రాష్ట్ర కార్యదర్శిగా వ్యవహరించిన కామ్రేడ్ కొరటాల సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ నర్రా రాఘవరెడ్డి, ఇప్పగూడెం గ్రామానికి మహాసభల సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నాడు కమ్యూనిస్టు ఉద్యమం ఒడిదొడుకులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఇప్పగూడెంలో ప్రతిష్టాత్మకంగా మహాసభలు కామ్రేడ్ మంతెన నారాయణరెడ్డి కామ్రేడ్ వెంకటేశ్వరరావు(పంతులు) సారథ్యంలో ఈమహాసభల నిర్వహణ జరిగింది. ఈ మహాసభలలో కామ్రేడ్ కల్లపు వెంకటయ్య జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆనాడు జరిగిన మహాసభలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల రైతాంగానికి సాగునీరు అందించాలనే తీర్మానం కూడా చేయడం జరిగింది. నిలువనీడ లేని పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఆనాడే తీర్మానం ప్రవేశపెట్టారు. పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉపాధి కల్పించాలని ప్రత్యేక తీర్మానం ప్రవేశపెట్టారు. అంతటి ఉత్సాహభరితమైన మహాసభ తర్వాత, ఈప్రాంతంలో తిరిగి నేడు జిల్లా మహాసభలు జరగడం మన ప్రాంతానికి గర్వకారణం. సీపీఐ(ఎం) స్టేషన్‌ఘన్‌పూర్ ప్రాంతంలో అనేక ప్రజా పోరాటాల నిర్వహించిన చరిత్ర కలదు. ప్రస్తుతం మన గ్రామాలలో దేవాదుల ద్వారా సాగునీరు వస్తుందంటే సీపీఐ(ఎం) పార్టీ చేసిన పోరాట ఫలితమే. జనగామ పూర్వ ఎమ్మెల్యే కామ్రేడ్ ఏసిరెడ్డి నరసింహారెడ్డి, ఆనాటి ఉమ్మడి వరంగల్ జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి కామ్రేడ్ కళ్లెపు వెంకటయ్య, వరంగల్ జిల్లా సమగ్ర అభివద్ధికై పాదయాత్ర నిర్వహించిన కామ్రేడ్ జి. నాగయ్య పోరాట ఫలితమే అని చెప్పవచ్చు. ఈ ప్రాంతంలో ముఖ్యంగా ఇప్పగూడెం ఆవాస గ్రామాలలో కమ్యూనిస్టు ఉద్యమం బలంగా ఉన్న రోజుల్లో కామ్రేడ్ మంతెన నారాయణరెడ్డి నిర్మాణ దక్షతలో చుట్టుపక్కల గ్రామాల్లో పార్టీ పటిష్టంగా ఉండేది. తాటికొండ, సముద్రాల, కోమటిగూడెం, మీదికొండ, కొత్తపల్లి, చాగల్లు, థానేధార్ పల్లి, క్రిష్టాజి గూడెం, గ్రామాలలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్‌లు గెలిచిన చరిత్ర సీపీఐ(ఎం) పార్టీకి ఉంది. ఈప్రాంతంలో పేదవారికి భూములు పంచిన చరిత్ర కూడా పార్టీకి ఉంది. యువతను ఏకం చేసి, విచ్ఛిన్న మార్గంలోకి పోకుండా పార్టీగా, ప్రజా సంఘాలుగా యువకులను చైతన్య పరిచింది. సీపీఐ(ఎం) అనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొనే విధంగా, మహిళల హక్కుల కోసం సీపీఐ(ఎం) తన గళాన్ని నాటి నుండి నేటి వరకు నిరంతరం వినిపిస్తూనే ఉంది. కార్మిక పక్షపాతిగా అనేక ఉద్యమాలు నిర్మించింది. స్టేషన్ ఘనపూర్ ప్రాంతంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు నిర్వహించి, సొంత హాస్టల్ భవనాలు సాధించిన ఘనత సీపీఐ(ఎం) పార్టీది. ప్రజా పోరాటాల సారథి..సీపీఐ(ఎం) 3వ మహాసభలు జయప్రదానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పార్టీ జిల్లా, స్టేషన్ ఘనపూర్ మండల కమిటీలు పిలుపునిస్తున్నాయి.

ప్రజా సమస్యల పరిష్కార సారథి సీపీఐ(ఎం) జిల్లా మహాసభల బహిరంగ సభకు తరలిరావాలి

మండల కార్యదర్శి, మునిగెల రమేష్



పోరాటాల సారథి సీపీఐ(ఎం) ఎర్రజెండా పార్టీ విధానాలే దేశానికి ప్రత్యామ్నాయం. ప్రజా పోరాటాలతో నిరంతరం ప్రజా పక్షపాతిగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేసుకొని ఏకైక పార్టీ సీపీఐ(ఎం) పార్టీ. స్టేషన్ ఘనపూర్ వేదికగా గతంలో 1984లో స్టేషన్ ఘన్‌పూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో ఉమ్మడి జిల్లా మహాసభలు జరిగాయి. నూతన జిల్లా జనగామ ఏర్పాటు తదుపరి సీపీఐ (ఎం) 3వ జిల్లా మహాసభలు జరుపు కోబోతున్నాం. అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని, నేడు(శుక్రవారం) నిర్వహించబోయే భారీ బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలి.

నేటి నుంచి సీపీఐ(ఎం) జనగామ జిల్లా మహాసభలు ప్రారంభం..

- హాజరుకానున్న తమ్మినేని, రాష్ట్ర నాయకులు

నవతెలంగాణ-జనగామ

జనగామ సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు నేటి(శుక్రవారం) నుండి ప్రారంభం కానున్నాయి. జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 27 28 తేదీలలో జిల్లా మహాసభలు నిర్వహించనున్నారు. ఈ మహాసభ సందర్భంగా శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్‌లోని క్రీడా ప్రాంగణంలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు. అంతకుముందు ఉదయం 11 గంటలకు స్టేషన్‌ఘన్‌పూర్ బస్టాండ్ సమీపంలోని కూరగాయల మార్కెట్ గ్రౌండ్ నుంచి గాంధీ సెంటర్ మీదుగా ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కన తెలంగాణ క్రీడా ప్రాంగణం వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించనున్నారు. తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు దర్యానాయక్ ప్రాంగణంలో మధ్యాహ్నం 1 గంటకు భారీ బహిరంగ సభ జరుగుతుంది. ఈబహిరంగ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నాగయ్య, ఎండీ.అబ్బాస్, రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగించనున్నారు. ఈబహిరంగ సభకు సుమారు 5 వేలకు పైగా పార్టీ శ్రేణులు ప్రజలను తరలించేందుకు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. అనంతరం శుక్ర, శని రెండు రోజులపాటు సీపీఐ(ఎం) జిల్లా మహాసభలో అమరుడు బొట్ల శ్రీనివాస్ నగరం మా గార్డెన్ లో జరగనున్నాయి.





ఈబహిరంగ సభ నిర్వహణ ఏర్పాట్లను గురువారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ అనుదినం ప్రజల వెంట ఉంటూ ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) పార్టీని ప్రజలు పూర్తిస్థాయిలో ఆదరించి అభిమానిస్తున్నారన్నారు. ఈభారీ బహిరంగ సభకు జిల్లాలోని పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు మేధావులు, విద్యార్థులు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కనకారెడ్డి వెంట సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, బొట్ల శ్రీనివాస్, జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, స్టేషన్‌ఘన్‌పూర్ మండల కార్యదర్శి రమేష్, జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మబిక్షం తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా.. 'నవతెలంగాణ'



- నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డి
- పాలకుర్తిలో క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజా సమస్యలను వెలికి తీయడంతో పాటు పేద ప్రజలకు, రైతులకు, కార్మికులకు, వ్యవసాయ కూలీలకు కరదీపికగా, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా 'నవతెలంగాణ' దినపత్రిక పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నవతెలంగాణ దినపత్రిక క్యాలెండర్‌ను ఝాన్సీరెడ్డి చిన్నారులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ పేదలు, శ్రామిక వర్గాలు, కార్మిక వర్గాల పక్షాన నవతెలంగాణ పనిచేస్తూ సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం అభినందనీయమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు ప్రభుత్వ తప్పిదాలను వేలెత్తి చూపడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. పేద వర్గాలకు కరదీపికగా నవతెలంగాణ తనదైన శైలిలో ముద్ర వేసుకుందని తెలిపారు. కార్మిక, శ్రామిక వర్గాల పత్రికగా సమాజంలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లావుడియా భాస్కర్‌నాయక్, మాజీ ఎంపీపీ గడ్డంయాక సోమయ్య, జిల్లా నాయకులు బొమ్మగాని భాస్కర్‌గౌడ్, మొలుగూరి యాకయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనె మహేందర్‌రెడ్డి, దేవస్థాన మాజీ డైరెక్టర్ లోనే శ్రీనివాస్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ళ ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, దుబ్బ తండా ఎస్సీ మాజీ ఉపసర్పంచ్ బానోతు కిషన్ నాయక్, గూడూరు మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, గూడూరు, వల్మిడి గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లి దేవేందర్, నీరటి చంద్రయ్య, నాయకులు ఏలూరి యాకన్న, అనుముల అంజీరావు, పన్నీరు యాకన్న, లాకావత్ రవినాయక్, దస్రు నాయక్, మల్లేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలకు తరలిరావాలి

- సీపీఐంఎం) మండల కార్యదర్శి మునిగెల రమేష్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

జిల్లా మహాసభలకు తరలిరావాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు, రేపు(శుక్ర, శనివారాల్లో) స్టేషన్‌ఘనపూర్ వేదికగా సీపీఐ(ఎం) పార్టీ జనగామ జిల్లా 3వ మహాసభలు జరుగుతున్నట్లుగా పేర్కొన్నారు. నేటిరోజున భారీ బహిరంగసభలో, ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. రైల్వే గేట్ రహదారి ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కన గల క్రీడా ప్రాంగణంలో భారీ బహిరంగసభ జరుగు తుందన్నారు. ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరు కానున్నారన్నారు. రెండు రోజులు జరిగే ఈజిల్లా మహాసభల్లో పేదల సమస్యలను పరిష్కరించాలని, అనేక తీర్మానాలు ప్రవేశపెట్ట నున్నారన్నారు. గడిచిన మూడేండ్ల ఉద్యమ అనుభవాల్ని సమీక్షించుకుని భవిష్యత్తు కార్యాచరణ



మూడేండ్ల పాటు సాగే ఉద్యమ నిర్మాణాన్ని రూపకల్పన చేస్తారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య, చిలుముల్ల భాస్కర్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

నేటి ర్యాలీని విజయవంతం చేయాలి

నవతెలంగాణ - జనగామకలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం(నేడు) నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని ఆ పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు కోరారు. బుధవారం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం చౌరస్తా నుండి ర్యాలీగా తరలి వెళ్ళి కలెక్టర్ మెమోరాండం ఇస్తామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పాలకుర్తి ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డి, పీసీసీ సభ్యులు, జిల్లా ముఖ్య నాయకులు పాల్గొంటారని చెప్పారు. ఈకార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాంబాబు, డాక్టర్ రాజమౌళి, పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాళా కళ్యాణి, మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్, జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, రఘునాథ్‌పల్లి మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, డైరెక్టర్ వంగాళ మల్లారెడ్డి, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి, గొలుసుల దుర్గేష్, శివరాత్రి కుమార్, బంగి భాస్కర్, నామాల బుచ్చయ్య, నామాల శ్రీను మైనార్టీ అధ్యక్షులు అజారుద్దీన్, పట్టణ మైనార్టీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మున్నీ బేగం, గొల్లపల్లి బాలచందర్, మచ్చ ప్రవీణ్ మోర్తాల ప్రభాకర్, తాటికొండ వెంకటేష్‌యాదవ్, లోనే శ్రావణ్ కుమార్, నారగోని కుమార్, వడ్లకొండ శివప్రసాద్, గంగుల మల్లారెడ్డి, రాజు, అర్షాద్ రహమాన్, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రోళ్ల శ్రీనివాస్ అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి..

నవతెలంగాణ-బచ్చన్నపేట

బీఆర్ఎస్ నేత, మాజీ ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ను అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి అన్నారు. ఒక ప్రకటన ద్వారా వారు మాట్లాడుతూ ప్రశ్నిస్తున్నందుకే ఎర్రోళ్లపై కక్షగట్టి అక్రమ కేసులతో వేధించాలని చూస్తున్నారన్నారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా తెల్లవారుజామున ఎర్రోళ్ల ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ పార్టీకి కేసులు కొత్త కాదని, అరెస్టులు అంత కన్నా కాదన్నారు. ఆత్మగౌరవ పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో ఇలాంటి బెదిరింపు చర్యలకు భయపడే వారెవరూ లేరన్నారు.

నవతెలంగాణ
మహబూబాబాద్
శుక్రవారం డిసెంబర్ 27, 2024
www.navatelangana.com

భూమిలేని నిరుపేదలందరికీ సంవత్సరానికి రూ.12వేలు ఇవ్వాలి

జల్లే జయరాజ్, సీఐటీయూ మండల కార్యదర్శి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం విలేజ్, ఎన్టీఆర్ నగర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో భూక్య విజయ అధ్యక్షతన సమావేశమైన సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారంగా భూమిలేని నిరుపేదలందరికీ సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు వందరోజుల పనికి ముడి పెట్టడం సరికాదన్నారు. ఉపాధి హామీలో వంద రోజులు పని పూర్తి చేసుకున్న వారికి మాత్రమే రూ.12వేలు ఇస్తామనడం కరెక్ట్ కాదన్నారు. భూమిలేని నిరుపేదలందరికీ సంవత్సరానికి రూ.12 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. వితంతువులకు, వృద్ధులకు , వికలాంగులకు అర్హులైన అందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో బాదావత్ శాంతి, బానోతు శిరీష, చీపిరి కవిత, మాధవి, గద్దల లక్ష్మి, సువర్ణ, మేరీ పాలులు పాల్గొన్నారు.

మానుకోట ముద్దుబిడ్డ.. ప్రభుత్వ సలహాదారు వేం..

- ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు
- బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాదవ రెడ్డి
- ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం
- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు





మనుకోట ముద్దుబిడ్డ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల యాదవరెడ్డి తెలిపాడు. స్థానిక విశ్రాంతి భవనలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎదేళ్ల యాదవరెడ్డి ఆధ్వర్యంలో గురువారం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని మహా అన్నదాన కార్యక్రమాన్ని వెయ్యి మందికి నిర్వహించి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన వేం నరేందర్ రెడ్డి ఎమ్మెల్యేగా గతంలో గెలిచి ఈప్రాంత అభివద్ధికి కృషి చేసి బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తి ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి సలహా దారుడిగా ఎన్నికై ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నటువంటి వ్యక్తికి ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారన్నారు. రాష్ట్ర సేవలో ఆయన సేవలు ఎన్నో ఉన్నాయని అలాంటి గొప్ప వ్యక్తి జన్మదిన వేడుకలను ఇక్కడ నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అందుకోసమే ఈస్థానిక విశ్రాంతిభవనంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని వెయ్యి మందికి నిర్వహించామన్నారు. పేదలకు కూడా పంపిణీ చేశామన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల అధ్యక్షులు ప్రభాకర్, మాజీ జడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు, తిరుమల జగన్, వెంకటరెడ్డి, గోవర్ధన్, జితేందర్ తోట యాకయ్య, దేవుడు సుందర్‌కిషన్, రత్నపురం యాకయ్య, బొల్లెపల్లి సతీష్, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

డీసీసీ ఉపాధ్యక్షుడు బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో..

సీఎం రేవంత్ రెడ్డి ప్రజా వ్యవహారాలు, ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు డీసీసీ ఉపాధ్యక్షుడు గుగులోతు బాలాజీ నాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని ఆయన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకునే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఈ ప్రాంతంలో నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఆయన ఈప్రాంత అభివృద్ధికి కషి చేస్తున్నాడన్నారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్ది రాజేష్, ఎఎంసీ డైరెక్టర్ భాస్కర్‌నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మానేందర్, వెన్నం క్రాంతిరెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్, భిక్షపతి, రమేష్, వీరన్న, భీముడు మంగీలాల్ రామునాయక్, శ్రీశైలం, సురేష్‌నాయక్, సమరం బొజ్జ నాయక్ సాయిలు పాల్గొన్నారు.



ఘనంగా వేం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కురవి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో వేం నరేందర్ రెడ్డి పేరు మీద అర్చన చేయించి గుడి సెంటర్‌ఓ కేక్ కట్ చేశారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం, శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శేఖర్, గార్లపాటి వెంకట్ రెడ్డి, కురవి టౌన్ అధ్యక్షులు రాజేందర్ నారాయణ, ఎస్సీ సెల్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రజినీకాంత్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు డాక్టర్ దడిగల శరత్, వీరభద్ర స్వామి దేవాలయ ధర్మకర్తలు దొంగల జనార్దన్ రెడ్డి, భిక్షపతి, ఉప్పలయ్య, ఆవుల అన్నయ్య, వెంపటి శ్రీను, బాలగాని శ్రీనివాస్, చిన్నం గణేష్, బాధావత్ సక్రు, మాజీ ఎంపీటీసీ, వద్దుల శోభా సురేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల మాజీ చైర్మన్ మిరియాల లక్ష్మయ్య కొరవి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరాల వీరన్న, బాదే వీరభద్రం, మాజీ సర్పంచ్ తుకారం నాయక్, శ్యామల శ్రీను, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కామిండ్ల వీరన్న, దైద భద్రయ్య, అంబాటి వెంకటనారాయణ, బండి మల్లయ్య, మాలోతు వీరన్న రాజు నాయక్ యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళకు రూ:2500 ఇవ్వాలి

- ఐద్వా సర్వేలో జిల్లా అధ్యక్షురాలు కందులూరి కవిత

నవతెలంగాణ- మరిపెడ



గత ఎన్నికల హామీల్లో భాగంగా గృహలక్ష్మి పథకానికి రూ.2500 ప్రతి మహిళకు ఇస్తామని హామీ ఇచ్చారని కా నేటికీ ఆ పథకం అమలు నోచుకోలేదని వెంటనే చెల్లించాలని, భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్షురాలు కందులూరి కవిత అన్నారు. మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం(బంగ్లా)లో మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే గురువారం నిర్వహించారు. ఈసర్వే కార్యక్రమంలో గృహలక్ష్మి పథకం కింద రూ.2500 ఇవ్వలేదని, అదేవిధంగా గ్యాస్ డబ్బులు పడడం లేదని, ఉచిత బస్సులు పెట్టి బస్సులను చాలావరకు రద్దు చేశారని, కళ్యాణ లక్ష్మి కింద అర తులం బంగారం ఇస్తామని చెప్పి మభ్యపెట్టారని సంవత్సరం కావస్తున్నా ఇంతవరకు నెరవేర్చలేదని ఒకటి మాత్రమే నెరవేర్చా రన్నారు.మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే మండల కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈసర్వే కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు కొకు శ్రీదేవి, ఐద్వా సభ్యురాలు రాజమ్మ ఎల్లమ్మ, వెంకటమ్మ, అబ్బామ్మ , అరుణ, రజిత తదితరులు పాల్గొన్నారు

మంచినీటి సమస్యను పరిష్కరించాలి

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దొంతు సోమన్న

నవతెలంగాణ- మరిపెడ



మరిపెడ మండల కేంద్రంలోని మైనార్టీ కాలనీలో మంచి నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని భూమిలేని కూలీలకు ఏటా రూ.12వేలు ఒకేసారి ఇవ్వాలని సీపీఐ(ఎం) మరిపెడ పట్టణ కార్యదర్శి దొంతు సోమన్న ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ (ఎం) బృందం మైనార్టీ కాలనీలో పర్యటించి ఇంటింటి సర్వే నిర్వహించారు. అనంతరం సోమన్న మాట్లాడుతూ మైనార్టీ కాలనీకి గత 15 రోజులుగా మంచినీరు అందక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని మునిసిపల్ అధికారులపై మండిపడ్డారు. మైనార్టీ కాలనీలో సీసీ రోడ్లు సైడ్ డ్రైనేజీ వ్యవస్థ లేక ఇబ్బంది పడుతున్నారని, మైనార్టీ కాలనీ నుండి డిగ్రీ కాలేజీ టవర్ వరకు సీసీరోడ్ ఏర్పాటు చేయాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు రూ.2500, నిరుద్యోగ భృతి, రేషన్ కార్డులు, రైతు భరోసా పేదలు కట్టుకున్న ఇండ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు పాల్వా ఎల్లమ్మ, స్థానికులు భూపతి వెంకటేశ్వర్లు, శ్రీను, కృష్ణ, భూలక్ష్మి, రమేష్, వెంకన్న , ప్రసాద్, లక్ష్మి, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలి

సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి

నవతెలంగాణ-బయ్యారం:



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న బస్తాలను వెంటనే తరలించాలని దానికనుగుణంగా చర్యలు చేపట్టాలని సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి ఫోన్ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బస్తాలు నిల్వ ఉండడంపై వివరించారు. వెంటనే స్పందించిన మంత్రి ధాన్యం బస్తాలు వెంటనే మిల్లులకు తరలించాలని కలెక్టర్‌కు ఆదేశాల జారీ చేశారని ఆయన తెలిపారు. గత రెండు రోజులగా కురుస్తున్న అకాల వర్షాల నేపథ్యంలో రైతులు ఆందోళనలో ఉన్నారని, రైతుల ఇబ్బంది గ్రహించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, రైతులు ధాన్యం బస్తాలు సెంటర్లలో నిల్వ ఉన్నట్లు రైతులు తెలిపారని పేర్కొన్నారు. రెండు మూడు రోజుల్లో కొనుగోలు సెంటర్‌లో ధాన్యం నిల్వలు లేకుండా ఇతర జిల్లాల మిల్లర్లుకు ఆర్‌ఓలు ఇచ్చి ధాన్యం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. వెంటనే స్పందించిన మంత్రికి సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆసరా పెన్షన్ మంజూరు చేయండి ప్రభో..!

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కే సముద్రం మండల కేంద్రంలోని వేం నరేందర్ రెడ్డి ఫ్లెక్సీని చూసి కే సముద్రం మండల కేంద్రంలో ఉప్పరపల్లి గ్రామ మహిళ అల్లం ఉప్పమ్మ రూ.వేల పెన్షన్ మంజూరు చేయండి ప్రభుఅని వేం నరేందర్ రెడ్డి ఫ్లెక్సీకి వేడుకుంటున్న దశ్యం.

రాష్ట్ర ఆరవ మహాసభలను జయప్రదం చేయండి



- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్

నవతెలంగాణ-మహబూబాబాద్

చలో నల్లగొండకు రండి.. కదలిరండి.. అని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. గురువారం మహబూబాబాద్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యంతో హక్కులు - బాధ్యతలు ఉద్యమ నేత్రాలుగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పనిచేస్తుందని ప్రతి రెండేండ్లకు ఒకసారి నిర్మాణ మహాసభలు జరుగుతాయన్నారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఆరవ మహాసభలు నల్లగొండలో ఈ నెల 28, 29, 30 తేదీలలో జరుగుతాయన్నారు. మహాసభల మొదటి రోజు వేల మంది ఉపాధ్యాయులతో మహాప్రదర్శన, భారీ బహిరంగసభ, ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలతో పండుగ వాతావరణంలా ఉత్సాహభరితంగా ప్రారంభమావుతాయన్నారు. బహిరంగసభకు ముఖ్యఅతిథులుగా శాసన మండలి చైర్మన్, గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఆకునూరి మురళీ తెలంగాణ విద్యాకమీషన్ చైర్మన్, ఈవీ నర్సింహారెడ్డి పాఠశాల విద్య డైరెక్టర్, ఇలాత్రి పారి నల్లగొండ జిల్లా కలెక్టర్‌లు పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం పలు అంశాలపై విద్యా సదస్సు ఉంటుందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థలో మధ్య తరగతి ప్రజలకు ఏం జరుగుతుంది? అనే అంశంపై ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, విద్యలో రాజ్యాంగ విలువలు అనే అంశం పై డాక్టర్ కె.శ్రీనివాస్ సీనియర్ పాత్రికేయులు, జాతీయ విద్యావిధానం - ప్రభుత్వ విద్యపై ప్రభావం అనే అంశంపై కుమారి అయిషీఘోష్, ఎస్ఎఫ్ఐ జాయింట్ సెక్రటరీలు ప్రసంగిస్తారన్నారు. ఈమహాసభలలో ఎన్ఈపి 2020 దుష్ఫలితాలు రాష్ట్రంలో అమలుపై, సీపీఎస్ రద్దు, ఓపిఎస్ అమలుపై, జీవో 317 బాధితులకు న్యాయం చేయడంపై, మోడల్ స్కూల్స్, కేజీబీవీ, గురుకుల పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలపై, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలపై, పెండింగ్ లో ఉన్న డీఏ లు, వివిధ రకాల బిల్లుల చెల్లింపులపై, పీఆర్సీ అమలు తదితర రాష్ట్ర విద్యారంగం పరిస్థితి గురుంచి, ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలు, వాటి పరిష్కారం ఉద్యమాలు, భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చస్తారన్నారు. ఈమహాసభలకు జిల్లాలోని అన్ని మేనేజ్‌మెంట్ల నుండి, అన్ని మండలాల నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు తరలి రావాలని కోరారు. ఈసమావేశంలో జిల్లా కార్యదర్శి పి.మంజుల, మండలాల బాధ్యులు, ఉపాధ్యాయులు ఎం.ప్రవీణ్ కుమార్, ఎం.కుమార్, కె.రాజశేఖర్, కె.శ్రీనివాస్, భరత్‌కుమార్, రాంబాబు, ఎస్.శైలజ, సురేష్, రమ్య బాలరాజు, వరప్రసాద్, సోమేశ్వర్, రాంబాబు, సునీత, మాధవిలు పాల్గొన్నారు.

జీపీ కారోబార్ మృతి

- పది నెలలుగా అందని జీతాలు
- వైద్యానికి డబ్బులు లేక అనారోగ్యంతో మృతి

నవతెలంగాణ-పెద్దవంగర:



ఉప్పెరగూడెం గ్రామ పంచాయతీ కారోబార్ బైన రవికుమార్ (36) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. గత కొన్నేళ్లుగా జీపీ కారోబార్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన మూర్ఛ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. పది నెలలుగా గ్రామ పంచాయతీ కార్మికులకు జీతాలు నిలిచి పోయాయి. దీంతో గతంలో చేసిన అప్పులు పెరిగి, తిరిగి వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేక అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుడికి భార్య ప్రవళిక, కుమార్తె, కుమారుడు ఉన్నారు. రవి కుమార్ కుటుంబానికి గ్రామ ప్రత్యేకాధికారి, తహశీల్దార్ వీరగంటి మహేందర్‌ల సహకారంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి హేమలత రూ.10 వేలు అందజేశారు. సీఐటీయూ మండల అధ్యక్షుడు కసిరబోయిన కుమారస్వామి, కారోబార్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కారోబార్ మృతి బాధాకరమన్నారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన మృతి ప్రభుత్వ హత్య అని ఆరోపించారు. సకాలంలో జీతాలు అందక గ్రామ పంచాయతీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీపీ కార్మికులకు ప్రభుత్వం నెలనెలా జీతాలు చెల్లించాలన్నారు. కారోబార్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు పరుశురాములు, శ్రీకాంత్, మధుకర్, పాషా, సతీష్, దేవ, కళ్యాణ్ చారి, దేవేందర్, లక్ష్మణ్, భిక్షపతి, మేకల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడి ఉద్యోగుల నిరసన

21వ రోజుకు చేరిన ఎస్ఎస్ఏ సమ్మె

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని గురువారం మహబూబాబాద్‌లో తహసీల్దార్ కార్యాలయం ముందు 21వ రోజు నిరసన దీక్షలో గురువారం బతు కమ్మ ఆడి ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈదీక్ష శిబిరాన్ని ఉద్దేశించి జేఏసీ అధ్యక్షులు మహంకాళి వీరన్న మాట్లాడారు. గత ప్రభుత్వంలో ప్రతిపక్షంగా ఉన్నటువంటి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పటి ప్రభుత్వంలో నిరసన చేస్తుంటే అక్కడికి వచ్చి మీవి చిన్న కోరికలే గొంతెమ్మ కోరికలు కావని, మా ముందుకొచ్చి ఒక నెలలోనే మీకు మా ప్రభుత్వం వస్తే రెగ్యులరైజ్ చేస్తామని తెలియపరచి నేటికి సంవత్సరమయినా ముఖ్యమంత్రి పర్మినెంట్ చేయలేదన్నారు ప్రభుత్వానికి మేము వ్యతిరేకరంకాదన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా జాక్ అధ్యక్షులు మహంకాళి వీరన్న, ఆర్ట్, క్రాఫ్ట్ పీఈటీల అధ్యక్షుడు వి.ప్రభాకర్, కొత్త శ్రీనివాసులు, నవీన్, నారాయణ అమరేష్ రాము, బిచ్చు, మంగీలాల్, మాధవి కరుణ, మంజుల, కల్పన ఉద్యోగులు పాల్గొన్నారు.

డిటెన్షన్ విధానాన్ని విరమించుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు వీపీ సాను


నవతెలంగాణ -కురవి



5,8 తరగతుల్లో డిటెన్షన్ అమలు చేయాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల డ్రాపౌట్స్ పెరుగుతారని. పేద పిల్లలు, ప్రభుత్వ పాఠశాలలే నష్టపోతాయని ప్రభుత్వం ఈనిర్ణయాన్ని విరమించు కోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆలిండియా అధ్యక్షులు వీపీ సాను కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కురవిలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ అధ్యక్షత జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లడుతూ స్వాతంత్ర్యం వచ్చిన 63 సంవత్సరాల తర్వాత 2009లో విద్యాహక్కు చట్టం తెచ్చారని, అందులో 8వ తరగతి వరకు (ప్రాథమిక విద్య) ఫెయిల్ చేయరాదనే నిబంధన సెక్షన్ 16లో ఉందని, డిటెన్షన్ కోసం విద్యాహక్కు చట్టాన్ని కూడా మార్పు చేసి, ప్రైవేటు, కార్పొరేట్ వర్గాలకు చదువు అమ్ముకునేలా చేసి, పేదలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ విద్యను దెబ్బ తీయడమేనని వారన్నారు. ఇప్పటికీ దేశంలో ఉన్నత విద్యలో ప్రవేశించే వారు కేవలం 23శాతంలో ఎస్సీల్లో 11.6 శాతం, ఎస్టీల్లో 7.3 మాత్రమే ఉన్నారు. మన దేశ అక్షరాస్యత 74.04 వుందని ఈ నిర్ణయం వల్లన మరింత డ్రాప్ అవుట్స్ పెరుగుతారన్నారు. కేంద్ర నిర్ణయం వలన పేద విద్యార్థులే పై చదువులకు దూరమవుతారని, బాలిక విద్య మరింత దిగజారుతుందని, బాల్య వివాహాలు పెరుగుతాయన్నారు. డిటెన్షన్ విధానం వలన 5,8 తరగతుల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు డ్రాపౌట్స్ కావడం, బాలకార్మికులుగా మారడం జరుగుతుందన్నారు. విద్య, విద్యార్థి యొక్క సంపూర్ణ వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి చేసేదిగా ఉండాలి తప్ప కేవలం సంవత్సరం చివరలో పెట్టే పరీక్షల్లో వచ్చే మార్కులు, గ్రేడ్లతో విద్యార్థుల జ్ఞానాన్ని కొలవడం సరైంది కాదని, విద్యావేత్తలు, మానసిక నిపుణులు ప్రకటించారని, కార్పొరేట్ మయం అయిన ప్రభుత్వాలకు అవి కనబడడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజెపి తీసుకుని వస్తున్న నో డిటెన్షన్ పాలసీ నిలుపుదల చేసి, అమలు కాకుండా చూడాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు తెలిపారు. రాష్ట్ర విద్యారంగానికి తక్షణమే మంత్రిని నియమించాలని, రాష్ట్రంలో రోజు రోజుకు. విద్యారంగం. దివాళా తీస్తుందని, ఫుడ్ పాయిజన్ ఘటనలు, గురుకులాల్లో అనేక సమస్యలు బయటకు వచ్చినా వాటిని ప్రభుత్వం పెడ చెవిన పెడుతుందన్నారు.. పెండింగ్ స్కాలర్ షిప్స్ విడుదల చేయలేదని, కెజిబివి, సమగ్ర శిక్ష ఉద్యోగులు. సమ్మె చేస్తున్నారని వారి డిమాండ్లను తక్షణమే పరిష్కారం చేయాలన్నారు. సంక్షేమ వసతిగృహాలు, యూనివర్సిటీలలో సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తూ తీర్మానం చేస్తుందని నాగరాజు తెలిపారు. ఈసమావేశాలలో రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్, మహబుబాబాద్ జిల్లా ఎస్ఎఫ్ఐ కన్వీనర్ పట్ల మధు, జిల్లా కో-కన్వీనర్లు సూర్య ప్రకాశ్, గందసిరి జ్యోతి బసు, మహబుబాబాద్ జిల్లా నాయకులు సింహద్రి, గుండ్ల రాకేష్, మురళి, మౌలానా, మహేష్ , వినయ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రమజీవుల అండతో ఎర్రజెండా రెపరెపలు

నవతెలంగాణ -మరిపెడ



శ్రమజీవులకు ఎల్లప్పుడూ అండగా నిలిచేది ఎర్రజెండా అని కార్మికుల అండతో ఎర్ర జెండా రెపరె పలాడు తుందని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ ఉద్యమిస్తుందని మరిపెడ మండల కార్యదర్శి మార గాని బాలకృష్ణ అన్నారు. గురువారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని విశ్రాంతి భవనం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అరుణ పతాకాన్ని ఎగరవేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఎండీ.అబ్దుల్ రషీద్, వీరేందర్, లింగయ్య రాములు, యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఎంతో మేలు

ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బోటి బాటి రెస్టారెంట్‌ను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ స్వయం ఉపాధి ఎంతో మేలు అని, మంచి రుచికరమైన భోజనాలు ఏర్పాటు చేసి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకునే కుటుంబ పోషణ కోసం ఆర్థికంగా బలపడడం కోసం స్వయం ఉపాధి ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్ల నాగేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ బండారు వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారు దయాకర్, పట్టణ అధ్యక్షులు మురళీ, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరికలు

సాధరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే మురళీనాయక్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల కేంద్రంలో ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్‌రెడ్డి జన్మదిన సందర్భంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ నాయకులు బోనగిరి వీరన్న, జెనగల స్వామిలు బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన ఆపర్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఉప్పరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు, నాయకులు బండారు దయాకర్, మెట్టు రవీందర్‌రెడ్డి, తండ వేంకటేశ్వర్లు, బోనగిరి రమేష్, జనగల స్వామి, తిరుగుడు వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.



క్వారీ గుంతలో పడి యువకుడు గల్లంతు

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్



తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన కడెం హరీష్ (17) అనే యువకుడు గ్రామంలోని క్వారీ గుంతలో ప్రమాదవశాత్తు జారిపడి గల్లంతయ్యాడు. యువకుడు గల్లంతై 24 గంటలు గడుస్తున్నా సంఘటన స్థలానికి రెస్క్యూటీం రాకపోవడంతో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు మండిపడుతున్నారు. ప్రస్తుతం క్వారీ గుంత వద్ద గ్రామస్తులతో కలిసి పోలీస్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. యువకుడి మృతదేహం ఆచూకీ లభించకపోవడంతో సంఘటన స్థలం వద్ద కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

క్రీడాకారులకు వాలీబాల్స్ అందజేత



నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు గారి ఆదేశాల మేరకు మహా ముత్తారం మండలంలోని బోర్ల గూడెం వాలీబాల్ క్రీడాకారులకు గురువారం వాలీ బాల్స్ అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, సుధాటి సుకునాకర్ రావు, వారితోపాటు పుల్యాల సంజీవ్, పుల్యాల సంపత్, భీముని అశోక్, మహేష్, వావిళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హేమాచలుని శాంతి కళ్యాణం



నవతెలంగాణ-మంగపేట

రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన ములుగు జిల్లా మంగపేట మం డలం మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీన సింహస్వామి వారి దేవస్థానంలో గురు వా రం స్వామి వారి శాంతి కళ్యాణం నిర్వహించారు. ప్రతీ నెల స్వాతి నక్షత్రం రోజు శాంతి కళ్యాణం నిర్వహిస్తారు. ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం స్వామి వారి శాంతి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ, అర్చ కులు కైంకర్యం రాఘవచార్యులు, ముక్కామల రాజశేఖరశర్మ , సహాయ అర్చకులు కా రంపూడి పవనకుమారాచార్యులు, ఈశ్వర్ చందుశర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మహస్తం అమలు ఎప్పుడో ?

- పేదలకందని తొమ్మిది రకాల సరుకులు
- ఆకాశాన్నంటుతున్న నిత్యావసరాల ధరలు
- పథకం అమలు చేయాలని వేడుకోలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



రాష్ట్రం విడిపోయింది. ప్రభుత్వం మారిపోయింది. ఇక ఎలాగూ ఈ పథకం ఎత్తివేస్తారని అనుకున్నారో ఏమో! ఎటువంటి ఉత్తర్వులు లేకుండానే అమ్మహస్తం పథకానికి అధికారులు చెల్లుచీటి చెప్పేశారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో నిరుపేదలకు రూ.185కే తొమ్మిది రకాల సరుకులు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ హస్తం పథకాన్ని ప్రారంభించింది. 2015 నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం వ చ్చిన తరువాత కొద్ది రోజులు అమలు పరిచి ఆ పథకాన్ని విస్మరించింది. పేదలకు నిత్యావసర సరుకులు అంది స్తామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం పేదలకు చేరకుండా పోయింది. గత ప్రభుత్వంలో అమ్మ హస్తం పథకం ప్రకటనలకే పరిమితమయిందని,నిరుపేదల కోసమే పథకం ప్రవేశపెట్టి వదిలేశారని పలువురు ఆరోపి స్తున్నారు. తొమ్మిది రకాల సరుకులు జాడ దరిదాపుల్లో కని పించకుండా పోయింది. మండలంలోని నిరుపేదలకు తక్కువ ధరకే నిత్యవసర వస్తువులను అందించే అమ్మ హస్తం పథకాన్ని అప్పటి పౌరసరాపరాల శాఖ మంత్రిగా ఉ న్న ప్రస్తుత ఐటి మంత్రి శ్రీధర్ బాబు మంథని నియో జకవర్గంలో ప్రారంభించారు. కాగా మల్హర్‌రావు మండ లంలోని 15 గ్రామపంచాయతీల్లో 19 రేషన్ దుకాణాల్లో 8,906 వేల తెల్లరేషన్ కార్డులు ఉన్నాయి. వీరందరికి పూర్తి స్థాయిలో సరుకులు అందించాలని లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు కొండెక్కడంతో పేదలు పాత పథకాన్ని మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు చేయాలని కోరుతున్నారు. ప్రస్తుత ఐటి శాఖ మంత్రి శ్రీదర్ బాబు ఆలోచనల విధానంతో పేదలకు దొమ్మిది రకాల స రుకులతో పాటు.. పెరిగిన జనాభా ప్రాతిపదికన నూతన రేషన్ కార్డులు జారీ చేయాలని నిరుపేదలు ఎదురు చూస్తు న్నారు. బయట డబ్బులు వెచ్చించినా నాణ్యమైన సరుకులు అందని పరిస్థితి.. అమ్మహస్తం పథకంలో పామాయిల్, కందిపప్పు, పంచ దార, పసుపు, గోదుమపిండి, గోదు ములు, ఉప్పు, కారం, చింతపండు అందించాలని కోరుతు న్నారు. ఈ ప్రభుత్వంలోనైనా అన్ని పథకాలతో పాటు అమ్మ హస్తం పథకాన్ని అమలు చేయాలని పేదలు కోరు తున్నారు.

ధరలు విపరీతంగా పెరిగాయి

కూలీ పనులకు వెళ్లే మా లాంటి పేదలకు నిత్యావసరాలు పెరగడంతో ఇల్లు గడవటం భారంగా మారింది. మార్కెట్లో ఏది కొనాలన్నా ధరలు మండిస్తున్నారు. ఇకనైనా మాలాంటి పేదల కోసం అమ్మహస్తం పథకం అమలు చేసి.. రేషన్ దుకాణాల ద్వారా సరుకులు అందించాలి.



– ఇందారపు బక్క పిరయ్య, తాడిచెర్ల



రైతులకు న్యాయ విజ్ఞాన సదస్సు

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం అబ్బాపూర్ గ్రామ సమీపంలోని పంటపొలాలలో రైతులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సి ల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడారు. విత్తనాల చట్టం గురించి, పురుగు మందుల చట్టం గురించి, రైతుల సాగు చట్టాలు, కాలం చెల్లిన విత్తనాలను, పురుగుల మందులను వినియోగించవద్దని సూచించారు. ఉచిత న్యాయం ఎలా పొందాలో ? ఎవరికీ ఉచిత న్యాయం వర్తిస్తుందో వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్‌కుమార్, డిఎల్ఎస్ ఏ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సీపీఐ శత జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-రేగొండ

సీపీఐ శత జయంతి ఉత్సవాలను గురువారం రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పైళ్ళ శాంతికుమార్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 26 డిసెంబర్ 1925లో కాన్పూర్‌లో సీపీఐ నిర్మాణం జరిగిందన్నారు. దేశ స్వతంత్ర ఉ ద్యమంలో పాల్గొని బ్రిటీ సామ్రాజ్యవాదుల వ్యతిరేకంగా ప్రజలను సమీ కరించి సంపూర్ణ స్వతంత్ర ఉద్యమానికి పిలుపునిచ్చిందన్నారు. కాన్పూర్ లో కమ్యూనిస్టులపై బ్రిటిష్ వారు అనేక కేసులు పెట్టినా ఎదిరించి స్వ తంత్ర ఉద్యమంలో లక్షలాదిమంది కమ్యూనిస్టులు పాల్గొన్నారని తెలి పారు. అనంతరం కమ్యూనిస్టు పార్టీ అనేక ప్రాంతాలలో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటాలు నిర్వహించి పేద ప్ర జలకు అండగా నిలిచిందని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500మంది కమ్యూనిస్టులు ప్రాణాలర్పించి లక్షలాది ఎక రాల భూమిని పేద ప్రజలకు పంచినట్టు చెప్పారను. నేటికీ పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటాలు చేస్తూనే ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో రేగొండ మండల కార్యదర్శి పెంట రవి , అన్నారపు రాజేందర్, చిగురుమామిడి మోహన్, కుడారి భవాని, సాధు సారంగ పాణి, పరిసరాజయ్య తీగ సారంగం కాసర్ల శ్రీనివాస్ పెద్దపెల్లి రమేష్ కుమారస్వామి, ఎండి చాందిని, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.



యాదవ సంఘం నాయకుల పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన జక్కుల వెంకట స్వామియాదవ్ తల్లి బతుకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. గురువారం బాధిత కుటుంబాన్ని అఖిల భారత యాదవ సంఘం నాయ కులు పరామర్శించారు. సంఘం మండల మాజీ అధ్యక్షుడు యాదండ్ల రామన్నయాదవ్, కాటారం డివిజన్ అధ్యక్షులు ఆత్మకూరి స్వామియా దవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బోయిని రాజయ్యయాదవ్, డివిజన్ ఉపాధ్య క్షులు కొడారి చిన్న మల్లయ్యయాదవ్, గాధనవేన రాజీర్‌యా దవ్, జాగరి రాజయ్యయాదవ్ పాల్గొన్నారు.



వాహనాల తనిఖీ ముమ్మరం

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండల ఎస్సై ప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం యటేకుమట్ల రాఘవరెడ్డిపేట బ్రిడ్జి సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, తదితర ధృవపత్రాలు కలిగి ఉండాలని అన్నారు. లేదంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, కానిస్టేబుల్స్ మహేందర్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

20 లీటర్ల గుడుంబా పట్టివేత

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ ఎస్ఐ కే పవన్ కుమార్ తన సిబ్బందితో కలిసి బ్రాహ్మణపల్లి ఎల్అండ్‌టీ రోడ్డు వద్ద గురువారం పెట్రోలింగ్ నిర్వ హించారు. మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా సిరొంచ మండలం కొత్తపల్లికి చెందిన సొన్నారి లక్ష్మీపతి అనుమానాస్పదంగా కనిపించాడు. వెంటనే పోలీసులు పట్టుకొని తనిఖీ చేశారు. అతని వద్ద ఉన్న కవర్‌లో 20 లీటర్ల నిషేధిత గుడుంబా దొరికగా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.



గుంతలోకి దూసుకెళ్లిన కారు.. తప్పిన ప్రమాదం..

నవతెలంగాణ -తాడ్వాయి



కారు అదుపుతప్పి గుంతలోకి దూసుకెళ్లిన సంఘటన తాడ్వాయి మం డలం లింగాల గ్రామపంచాయతీ పరిధిలోని అడవి ప్రాంతంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... భద్రాద్రి -కొత్త గూడెం జిల్లాకు చెందిన వనదేవతల భక్తులు, వనదేవతల దర్శనానికి మేడారం వస్తున్నారు. ఈ క్రమంలో లింగాల అటవీ ప్రాంతంలో మూలమలుపు వద్ద, కం కర బోసి తారుపోయకపోవడంతో, కారు అదుపుతప్పి గుంతలోకి దూసుకెళ్లింది అయితే కారులో ఉన్న వాహనదారులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. మూలమలుపు వద్ద హెచ్చరిక బోర్డులు లేకపోవడం, రోడ్డు బాగా లేకపోవడం వల్ల గతంలో పలుమార్లు ఇలాంటి ప్రమాదాలు జరిగాయని స్థానికులు చెబు తున్నారు. అధికారులు స్పందించి లింగాల, పస్రా- గుండాల రహదారికి రోడ్డు సిగ్నల్స్, ఏడు కిలోమీటర్ల కంకర రోడ్డుపై వెంటనే తారు పోయాలని ఏజెన్సీ వాసులు కోరుతున్నారు. అలాగే ఇన్ని వాహనాలు అదుపుతప్పి పడిపోయిన కారణంగా రోడ్డు పోయకుండా వదిలివేసిన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



ఘనంగా మెపా ములుగు జిల్లా కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో (మెపా)- ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ ములుగు జిల్లా కార్యాలయంను మెపా వ్యవస్థాపక, రాష్ట్ర కమిటీ సభ్యులు ముఖ్య అతిథిలుగా హాజరై గురువారం ప్రారంభించారు. అనంతరం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్‌ముదిరాజ్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటి మెపా జిల్లా కార్యాలయం ములుగులో ఏర్పాటు చేయడం సంతోషమని అన్నారు. రానున్న కాలంలో అన్ని జిల్లాల్లో మెపా కార్యాల యాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం ములుగు జిల్లా అధ్య క్షులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో ము దిరాజ్ సంఘాలను ఐక్యం చేస్తూ మెపా'ను ముందుకు తీసుకెళ్తామన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం రాజు ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి ముదిరాజ్ మాట్లాడుతూ.. ముదిరాజ్‌లను ఐక్యం చేస్తూ అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య దర్శి సింగరాపు రామకృష్ణముదిరాజ్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజుముదిరాజ్, జిల్లా గౌరవ అధ్యక్షులు బండి రాజు ముది రాజ్, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు సాధు రఘుముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహా సభ జిల్లా అధ్యక్షుడు ఏర్ల వెంకన్న ముదిరాజ్, ఇంచర్ల మాజీ సర్పంచ్ మోర రాజయ్య, అబ్బాపూర్ మాజీ సర్పంచ్ గండి కుమార్, నర్సాపూర్ మాజీ ఉపసర్పంచ్ సాధు రాజు, మత్స్యశాఖ మాజీ జిల్లా అధ్యక్షుడు అనిల్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు రవీందర్ పాల్గొన్నారు.

ప్రజలను దోపిడీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్

నవతెలంగాణ - ములుగు



కేంద్ర ప్రభుత్వం జీఎస్టి పేరుతో దేశ ప్రజల పైన మోయలేని భారాలు మోపుతో పన్నుల రూపం లో దోపిడీ చేస్తుందని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భా గంగా ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురు వారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుద్యో గులపై పన్నుల భారాలు మోపడం తగదని, తక్షణ మే ఉద్యోగ నియామకాల దరఖాస్తులపై జీఎస్టి వ సూలు చేయడాన్ని ఉపసంహరించుకోవాలని అ న్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు క ల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని వస్తువులు, పిల్లల పాల పౌడర్, షార్పనర్, పెన్సిల్ కూల్ డ్రింక్స్, పాప్ కార్న్ ,లాంటి వాటి పైన పన్నుల భారాలను మోపుతున్న కేంద్ర ప్రభుత్వం ఆఖరికి నిరుద్యోగ యువతను కూడా వదలట్లేద న్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలను చదివిపిస్తున్నారని అన్నారు. కానీ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఉద్యోగాలకు దూరం చేసేవిధంగా వ్యవహరిస్తుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకపోవడం, అప్పుడప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్ లపై దరఖాస్తులకు జీఎస్టీ ని విధించడం దుర్మార్గమని అన్నారు. అగ్నివీర్ తో సహా మిగిలిన ఉద్యోగ నియామకాల దరఖాస్తు ఫా రాలపై 18 శాతం జీఎస్టీ వసూలు చేస్తుందని, ఉత్తరప్రదేశ్ లోని కళ్యాణ్ సింగ్ సూపర్ స్పెషాలిటీ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్లోని పలు ఉద్యోగ ఖాళీల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్ దరఖాస్తు ఫీజుతో పాటు దానిపై 18శాతం జీఎస్టీ వేశారన్నారు. నోటిఫికేషన్ లో అన్ రిజర్వ్ ,ఓబిసి కేటగిరీల వారికి రూ1000, ఎస్సీ, ఎస్టీలకు రూ600 దరఖాస్తు ఫీజు ఉండగా దానిపై జీఎస్టి 18 శాతం ఉందని, నిరుద్యోగ యువత పై అదనపు భారాలు మోపిన జీఎస్టిని ఉపసంహరించుకోవాలన్నారు. నిరుద్యోగ భీతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్య క్షులు కలువల రవీందర్, డివైఎఫ్ఐ నాయకులు చంటి, రాకేష్, ముషరాఫ్ సాయి ప్రవీణ్, భరత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్-82 జిలా ఎన్నిక

అధ్యక్షులుగా నాగుల తిరుపతిరెడ్డి

ప్రధాన కార్యదర్శిగా సాల్పల సంపత్

నవతెలంగాణ-మహదేవపూర్



తెలంగాణ విద్యుత్తు ఎంప్లాయిస్ యూనియన్ హెచ్-82 భూపాలపల్లి జిల్లా సర్వ సభ్య సమా వేశం మల్హార్‌రావు మండలం నాగులమ్మ గుడి ఆవ రణలో గురువారం జరిగింది. అనంతరం జిల్లా బాడీని కార్మికుల సమక్షంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా నాగుల తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సాల్పల సంపత్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన నాగుల తిరుపతిరెడ్డికి ఇప్పటికే ఎన్‌పిడిసియల్ పరిధిలో ఉత్తర విద్యుత్ పంపిణి సంస్థ కు కార్యనిర్వాహన్ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అదనంగా భూపాలపల్లి జిల్లా అధ్య క్షులుగా ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చందా. సతీష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులుగా ఏ సంపత్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీగాకుక్క. అంజయ్య, అసిస్టెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా పొన్నం. విద్యాసాగర్ చిలివేరు శ్రీధర్, మీడియా ఇన్‌చారిగా బోడ రఘునందన్, జాయిం ట్ సెక్రటరీలుగా కడారి ధనుష్, వేముల రవి ఎన్. రవికుమార్, ఆర్థిక కోశాధికారిగా పడిదల రవీందర్ రావుతోపాటు కార్యవర్గ సభ్యుల్ని ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, బాడీ సభ్యు లను కార్మికులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

గౌడ సొసైటీలను పునరుద్ధరించాలి

గౌడ జేఏసీ గౌడ్ ఐక్యవేదిక ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల భిక్షపతిగౌడ్

నవతెలంగాణ - ములుగు



ఏజెన్సీ ప్రాంతాలలో గౌడ సొసైటీలను పునరుద్ధరించాలని,ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గౌడ కులస్తులను ఎస్టీలుగా గుర్తించాలని గౌడ జేఏసీ గౌడ్ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతిగౌడ్ తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇస్తామని, ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గౌడులు హా జరు కావాలని అన్నారు. కల్లు సీజన్ ప్రారంభమైందని, తాళ్లు ఎక్కితేనే జీవనం సాగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సొసైటీలు రద్దైనా ఏ రాజ కీయ పార్టీ పట్టించుకోవడం లేదన్నారు. చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకునే పరిస్థితిలో గౌడ సంఘాలు ఉన్నాయని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న అమాయక గౌడ కులస్తులను మోసగిస్తున్నారని అన్నారు. ఏజెన్సీ సొసైటీల పునరుద్ధరణ కోసం ఏజెన్సీలో నివసి స్తున్న గౌడ కులస్తులను ఎస్టిగా గుర్తించే విధంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్

నవతెలంగాణ-ములుగు



ప్రజాస్వామ్య పరిరక్షణకు, మత రాజకీ యాలకు వ్యతిరేకంగా సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా గురు వారం ములుగు జిల్లా కేంద్రంలో బస్టాండ్ నుండి జిల్లా వైద్యశాల వరకు ర్యాలీ నిర్వహించి మజీద్ సెంటర్‌లో సీపీఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జంపాల రవీందర్ మాట్లాడుతూ.. ఈ 100 సంవత్సరాల వ్యవధిలో కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో విజయాలను సాధించిందన్నారు. తెలంగాణ విముక్తి, దేశ విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ కమ్యూనిస్టు నాయకులు కార్యకర్తలు అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా పదవులు ఉన్నా లేకు న్నా ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల పరి ష్కారం కోసం సీపీఐ పోరాడుతుందన్నారు. సోషలిజమే ప్రజలకు ప్రత్యామ్నాయం అన్నారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండీ అం జద్ పాష, సీపీఐ ములుగు,వెంకటాపూర్, గోవింద రావుపేట, తాడ్వాయి, వెంకటాపూర్ మండల కార్యదర్శులు ముత్యాల రాజు, బండి నర్సయ్య,వడి సారయ్య,బండారి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇంజం కొమురయ్య, జక్కుల అయిలయ్య, ప్రజాసంఘాల నాయకులు రాజేందర్, రాజు, సరో జన, రజిత, రామన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ ఉండి లెక్కింపు

నవతెలంగాణ- కురవి



శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం 17 హుండీల ద్వారా సందర్శకులు సమర్పిం చుకున్న కానుకలను గురువారం లెక్కించారు. 6 ఆగస్టు 2004 నుండి 25-డిసెంబర్ 2004 వరకు కానుకల ద్వారా మొత్తం ఆదాయం రూ.39,04,029 వచ్చినట్టు దేవాలయ ఈవో శ్రావణపు సత్యనారాయణ తెలిపారు. ఇందులో వీరభద్ర స్వామి ఆదాయం రూ. 28,32,577, భద్రకాళి అమ్మవారి ఆదాయం రూ.10,71,452 ఉన్నట్టు తెలిపారు. మిశ్రమ వెండి, బంగారం సం చులలో కట్టిన తేదీ రాసి తిరిగి ఉండిలో భద్రపర్చి నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ నిమిత్తం నరసింహులపేట శ్రీవెంకటేశ్వరస్వామి, దేవస్థానం కార్యనిర్వాహాధికారి కే వేణుగోపాల్, ఆల య చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్ చిన్నం గణేష్, వెంపటి శ్రీను, సక్కు నాయక్, కందిపాక ఉప్పలయ్య జనార్దన్ రెడ్డి సంజీవరెడ్డి, జి బిక్షపతి, సోమలనాయక్, శ్రీ వెంకటేశ్వర సేవా సమితి మహాలక్ష్మి సేవా సమితి వారు లెక్కింపులో పాల్గొన్నారు.



బాధితుడికి మొబైల్ అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థి చేనపూరి మహేష్ ఆయన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. మహదేవపూర్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ను గుర్తించారు. గురువారం తిరిగి బాధితుడు మహేష్‌కు అప్పగించినట్లు ఎస్ఐ కే పవన్ కుమార్ తెలిపారు. మొబైల్ ఫోను ను గుర్తించడంలో కృషి చేసిన కానిస్టేబుల్ చంద్రమోహన్‌ను ఎస్సై అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
7
శుక్రవారం డిసెంబర్ 27, 2024
www.navatelangana.com

పుష్ప 2 చిత్ర దర్శకుడు, నిర్మాతలు, సినిమా హీరోపై తక్షణం కేసు నమోదు చేయాలి

సీనియర్ జర్నలిస్టు, ప్రభుత్వ విశిష్ట పురస్కార అవార్డు గ్రహీత గడ్డం కేశవమూర్తి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



నేరప్రవృత్తిని ప్రోత్సహించడంతోపాటు, పోలీస్, రాజకీయ వ్యవస్థను పూర్తిగా కించపరిచే విధంగా నిర్మించిన పుష్ప 2 చిత్ర దర్శకుడు, నిర్మాతలు, సినిమా హీరోపై తక్షణం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని సీనియర్ జర్నలిస్టు, ప్రభుత్వ విశిష్ట పురస్కార అవార్డు గ్రహీత గడ్డం కేశవమూర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజహితం కోరుతూ సామాజిక అంశాలను తీసుకుని ఈ సినిమా నిర్మించలేదని, అంతా మోసపు సన్నివేశాలే ఇందులో ఉన్నాయని హనుమకొండ సిఐ సతీష్‌కు కేశవమూర్తి ఫిర్యాదు చేశారు. సినిమాలో ఒక స్మగ్లర్ వ్యవస్థను శాసించినట్లుగా ఉన్నదని, ఈ సినిమాలో ఆ కలప స్మగ్లర్ ను హీరోగా చూపారని, నేరాలు, ఘోరాలను నియంత్రిస్తూ శాంతి భద్రతలను పరిరక్షిస్తున్న పోలీస్ వ్యవస్థను ఇందులో విలన్ గా చూపించారని పేర్కొన్నారు. వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు బేసిక్ పే అమలు చేయాలి

ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా

నవతెలంగాణ-వరంగల్

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు బేసిక్ పే అమలు చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్‌ఖన్నా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ పని చేస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ 78 క్యాడర్లలో సుమారు 17,541 పనిచేస్తున్నారని చెప్పారు. 25ఏళ్ల నుంచి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ ప్రజల ప్రాణాలను కాపాడటంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గత బీఆర్ఎస్ ప్రభుత్వం



విడుదల చేసిన పీఆర్సీ ఏరియర్స్ 7నెలల వెంటనే చెల్లించాలని, ఎన్‌హెచ్‌ఎంలో 78 క్యాడర్స్ ఉద్యోగులకు 30 శాతం వెయిటేజ్ వర్తింపజేయాలి, హెల్త్ కార్డ్స్, హెల్త్ ఇన్సూరెన్స్, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరికీ సంవత్సరానికి 35రోజుల క్యాజువల్ లీవ్స్ మంజూరు, మహిళ ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని కోరారు. వైద్య ఆరోగ్య శాఖలో ఉన్న ఖాళీలను ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులతో భర్తీ చేయాలని, ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలనీ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంలో ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి పెట్టాలని, ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలన్నారు. 510జీవోలో నష్టం జరిగిన 4000మంది ఉద్యోగులకు కొత్త జీవో రిలీజ్ చేసి వేతనాలు పెంచాలని ఉద్యోగులకు బతుకుల్లో వెలుగులు నింపాలని అన్నారు.



ప్రైవేట్ కట్టడాల కోసం డివైడర్ తొలగింపు

మున్సిపల్ అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం

నవతెలంగాణ-వర్ధన్నపేట

మున్సిపల్ శాఖ ఆధీనంలో ఉన్న ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారిపై డివైడర్లు ప్రైవేటు వ్యక్తుల పెట్రోల్ పంపు కోసం వారి సౌకర్యం మున్సిపల్ శాఖ నిర్మించిన డివైడర్లు తొలగించడంలో ఆంతర్యమేమిటని పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు. పట్టణ అభివృద్ధి కోసం సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసి మధ్యలో డివైడర్ ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న మున్సిపల్ శాఖ అధికారులు ఓ ప్రైవేటు వ్యక్తి పెట్రోల్ పంపు సౌకర్యం కోసం పాకులాడడం ఏమిటని అధికారుల తీరుపై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గురువారం మాస్ ఆధ్వర్యంలో పలువురు డివైడర్ తొలగించిన దశ్యాన్ని పరిశీలించి మున్సిపల్ శాఖ తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డివైడర్ కూల్చివేతను పరిశీలించి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దె పాక రవీందర్ విలేకరులతో మాట్లాడుతూ ప్రైవేట్ కట్టడాల కోసం ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మిద్దెపాక రవీందర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు , టీఎంఆర్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మరిపట్ల అంజయ్య, మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఈరెల్లి శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ వివేకానంద, మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మారపల్లి ఎల్లయ్య డివైడర్ తొలగింపు ప్రదేశాన్ని సందర్శించారు.

బల్దియా కమిషనర్ సీసీయా మజాకా..!

ఫైల్ కదలాలంటే సీసీని ప్రసన్నం చేసుకోవాల్సిందే..?

ఏండ్ల తరబడి తిష్ట వేసిన సీసీ

అందరినీ బురిడీ కొట్టించడంలో నంబర్ వన్

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ మహా నగరపాలక సంస్థ కమిషనర్ దగ్గర ఓసీసీ ఎన్నో ఏళ్ల నుండి కమిషనర్ దగ్గర సీసీగా ఉంటూ ఆడింది ఆటగా పాడింది పాటగా వ్యవ హరిస్తున్నారని పలువురు ఆరోపణ వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ మహానగర పాలక సంస్థ కార్యాలయంకు ఎంతోమంది కమిషనర్లు విధులు నిర్వర్తించి బదిలీ అయిన వారు ఉన్నప్పటికీ ఓసీసీ మాత్రం ఏళ్ల గడిచిన తిష్ట వేసుకుని ఉండడం పట్ల ఎవరి అండదండలతో ఇన్ని ఏళ్ల నుండి కొనసాగుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. కొంతమంది కాంట్రాక్టర్లను మచ్చిక చేసుకుని వారి నుంచి కమిషన్లు తీసుకుంటున్నారని ఆరోపణలు లేకపోలేదు. బిల్డింగ్ పర్మిషన్, పెట్రోల్ బంకులకు ఎన్‌ఓసీలు తీసుకోవాలంటే సదరు సీసీని ప్రసన్నం చేసుకుంటేనే ఫైల్ ముందుకు వెళ్తుందని, అందుకే సీసీని కలిసి మాటామంతి చేసుకుని తమ ఫైళ్లను క్లియర్ చేసుకుంటున్నారనే చర్చ సాగుతుంది. ఇది ఇలా ఉంటే ఏళ్ల తరబడి తిష్ట వేస్తున్న సీసీని బదిలీ చేయకపోవడం చూస్తే పలువురిలో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గత కమిషనర్ ఉన్నప్పుడు కూడా బల్దియాలో సీసీ చక్రం తిప్పాడని గుసగుసలు వినవస్తున్నాయి. ఇంత తతంగం జరుగుతున్న బల్దియా కమిషనర్‌కు తెలిసి జరుగుతుందా తెలియక జరుగుతుందా అనే బిన్నాభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా కమిషనర్ సీసీపైన ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే..!

అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన ఆలయం

నవతెలంగాణ-వర్ధన్నపేట



మండలంలోని ఇల్లంద గ్రామ శివారులోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అయ్యప్ప దేవాలయం వద్ద గురువారం అయ్యప్ప మహా పడి పూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇల్లంద గ్రామానికి చెందిన ఊట్ల సంధ్యారాణి-నరేందర్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహించారు. అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లోగురు స్వాములు పెంచాల కుమార స్వామి, ఊట్ల పెద్దిరెడ్డి, మచ్చ సమ్మయ్య ఇల్లంద గ్రామానికి చెందిన పలువురు గురు స్వాములు పలు గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు మహిళలు పాల్గొన్నారు.

సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-హన్మకొండ

ఈ నెల డిసెంబర్ 27 నుండి జనవరి 2వరకు జరగనున్న సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేశారు. మొట్టమొదటిసారిగా గ్రామీణ స్థాయి నుండి నిర్వహిస్తున్న ఈ పోటీలు గ్రామస్థాయి, మండల స్థాయి మరియు జిల్లా స్థాయి పోటీలు పూర్తిచేసుకుని డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు రాష్ట్రస్థాయి పోటీలు ఒక పండుగ వాతావరణంలో నిర్వహించనున్నారు. క్రీడాకారుల సమాచారాన్ని గేమ్స్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా సంక్షిప్తం చేయడం, క్రీడాకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలు అందజేసేందుకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కషి చేస్తోంది.

ఇసుక తరలిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు: సీఐ

నవతెలంగాణ-కమలాపూర్

అక్రమంగా ఇసుక తరలిస్తున్న 3ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ హరికష్ణ తెలిపారు. గురువారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అంబాల గ్రామంలో పెట్రోలింగ్ డ్యూటీ నిర్వహిస్తుండగా అంబాల గ్రామం నుండి హనుమకొండకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ఓనర్లు ఏదూరి రమేష్, మునిగాల ప్రశాంత్‌గా గుర్తించామని, ఇసుకతో ఉన్న ట్రాక్టర్లను సీజ్ చేసి ట్రాక్టర్ డ్రైవర్ ల పై కేసు నమోదు చేసినట్లు సిఐ హరికష్ణ తెలిపారు

అంతరాలు లేని సమాజ నిర్మాణమే ధ్యేయం

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు

- ఘనంగా ఆ పార్టీ శతజయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

దేశ సంపద ప్రజలందరికీ చెందాలని వర్గ రహిత సమాజ నిర్మాణానికి గత వంద సంవత్సరాలుగా పార్టీ సుదీర్ఘ పోరాటాలు చేస్తుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి వేడుకల సందర్భంగా గురువారం శివనగర్ తమ్మెర భవన్ వద్ద శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ సమసమాజ స్థాపన కోసం అంతరాలు లేని నవ సమాజ నిర్మాణం కోసం 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఆవిర్భవించిందన్నారు. దేశవ్యాప్తంగా దున్నేవానికి భూమి కావాలని భూ పోరాటాలు నడిపి పేదలకు లక్షలాది ఎకరాల భూమిని పంచామన్నారు. కుల మత తత్వానికి మతోన్మాదానికి వ్యతిరేకంగా శాంతి కోసం దేశవ్యాప్తంగా ప్రజలను చైతన్యపరిచిందన్నారు. తెలంగాణ ప్రాంతంలో నిజాం వెట్టిచాకిరి బానిసత్వానికి వ్యతిరేకంగా దొరల గడీల నుండి 3వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూములను పేదలకు పంచినట్లు తెలిపారు. వరంగల్ జిల్లాలో భారీ పరిశ్రమల ఏర్పాటు, పేదలకు ఇండ్ల స్థలాలు, యువతకు ఉపాధిఅవకాశాలు కల్పించాలని, అండర్ డ్రైనేజీ నిర్మాణం, దేవాదుల ప్రాజెక్ట్



పూర్తి చేయుటకు పోరాటాలు చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు బాష్మియా, ప్రసాద్ రాష్ట్ర నాయకులు బిక్షపతి, శ్రీనివాస్ జిల్లా నాయకులు లక్ష్మణ్, రమేష్, రవీందర్, బద్రి, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : కమ్యూనిస్ట్ పార్టీ ప్రజా ఉద్యమాలకు వేగుచుక్క అని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు.గురువారం సీపీఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్, మాధన్నపేట రోడ్డులో శతజయంతి ఉత్సవాల సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం గడ్డంయాకయ్య అధ్యక్షతన నిర్వహించారు . సభలో పంజాల రమేష్ మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, అక్కపెల్లి రమేష్, గుండెల్లోకి మునీశ్వర్, పాలక కవిత, అంతా యాకూబ్, చింతకింది కుమారస్వామి, ఇల్లెందుల సాంబయ్య, కంబాల వెంకన్న, సోములు, గడ్డం నాగరాజు, పిట్టల సతీష్, మమత, గుంటని ఉపేంద్ర,పద్మ పాల్గొన్నారు.

నెక్కొండ : నెక్కొండలో భారత కమ్యూనిస్టు పార్టీ 99వ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ కూడలిలో సీపీఐ జెండాను పార్టీ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు ఆవిష్కరించి మాట్లాడారు. బూర్జువా వర్గ రాజకీయాలను కూలదోసి కార్మిక రాజ్యాన్ని ఏర్పాటు చేయడంలో సీపీఐ పార్టీ సఫలీకృతమైందన్నారు. కార్యక్రమంలో పర్వతం ఎల్లస్వామి, ప్రవీణ్, బుచ్చమ్మ, వీరయ్య, నర్సయ్య, శ్రీలత, రజిత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : బూర్జువా వర్గ రాజకీయ పార్టీలకు అతీతంగా పోరాటం చేయాలని, ఆ పార్టీల రాజకీయాలను కూలదోయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు కందిక చెన్నకేశవులు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 99 వసంతాలు ముగించుకొని వందో సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా గురువారం మండలంలోని చింత నెక్కొండలో పర్వతగిరి మండల కన్వీనర్ పర్వతం ఎల్లస్వామి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సిపిఐ పార్టీ జెండాను ఎగురేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ప్రవీణ్,పిట్టల బుచ్చమ్మ, దబ్బేట వీరయ్య, బక్కి నరసయ్య, ముత్యాల శ్రీలత, దూలం రజిత, చాగంటి స్వరూప, కందిక సతీష్, రాజ్ కుమార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 8
మహబూబాబాద్
శుక్రవారం డిసెంబర్ 27, 2024 www.navatelangana.com

జనగామ

ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

నవతెలంగాణ-పాలకుర్తి



సంస్కృతి సాంప్రదాయాలు ప్రతి బింబించే విధంగా మండల కేంద్రంలో గల పెద్దమ్మ తల్లికి ముది రాజ్ మహిళలు బోనాలు సమర్పి ంచారు. పెద్దమ్మతల్లి ఉత్స వాల్లో భాగంగా గురువారం బోనాల పండుగను మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మాజీ సైనిక వైద్యాధికారి కల్నస్ మాచర్ల భిక్షపతి బోనమెత్తి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా డాక్టర్ కల్నస్ బిక్షపతి మాట్లాడుతూ ముదిరాజులు కష్టజీవులని, వృత్తిని నమ్ముకొని సమాజానికి దూరంగా ఉన్నారని తెలిపారు. ముదిరాజులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదిగినప్పుడే ముదిరాజ్ సమాజానికి సార్ధకత పెరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు దాసరి మధు, మామిండ్ల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ తరాల చంద్రబాబు, మామిండ్ల సోమయ్య, దాసరి యాకయ్య, మామిండ్ల (ఫోనెక్స్) యాకన్న లతోపాటు ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

ఆర్థిక ఎదుగుదలకు స్వయం ఉపాధి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ఆర్థికంగా ఎదుగుదలకు సమాజంలో స్వయం ఉపాధి దోహదపడుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోలేపల్లి రంజిత్ రెడ్డి అన్నారు. చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో నిర్వాహకులు బండ రాజ్‌కుమార్ స్వయం ఉపాధికై ఏర్పాటు చేసుకున్న బేకరీ చిరు పరిశ్రమను గురువారం జిల్లా నాయకులు పోలేపల్లి రంజిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధి అవకాశాలతో ఆర్థికంగా సామాజికంగా బలపడవచ్చని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిరుద్యోగ యువతకు అధిక ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా ఏడాది పాలనలోనే సుమారు 50వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొంగరి రవి, విశ్రాంతి ఉద్యోగి బాల్నే రామయ్య, అంకం ఈశ్వర్, రాజేశ్వర్, రమేష్, తాడ గోని చంద్ర శేఖర్, ఉద్దేమారి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

సేవే లక్ష్యం గా పని చేయాలి

శిగ విజయ్ కుమార్ గౌడ్



నవతెలంగాణ-కొడకండ్ల

సంఘాలు, కులాలు, సంస్థలు, ఫెడరేషన్లు ఫౌండేషన్లు సేవే లక్ష్యంగా ముందుకు సాగాలని తనకు తోచినంతగా తాను తన సామాజిక వర్గాలకు బాధ్యతగా సేవ చేయాలని హైదరాబాద్ సుప్రజా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్‌కుమార్ గౌడ్ అన్నారు. గురువారం కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామంలో ఎలికట్టే వీరన్న-విజయ దంపతుల కుమార్తె ఉష-సాయి కుమార్‌గౌడ్‌ల వివాహానికి హాజరై ఆయన వధూవరులను ఆశీర్వదించారు. ఈసందర్భంగా తనను కలిసిన వివిధ సంఘాల నాయకులతో మాట్లాడారు. గ్రామంలో కౌండిన్య మహర్షి కంట మహేశ్వర స్వామి సూరమాంబ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో తమ హాస్పిటల్ లో తాటి చెట్టు నుంచి పడిపోయిన వారికి, గాయాలపాలైన వారికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. అలాగే అమెరికాలో మన మిత్రులు శ్రేయోభిలాషులంతా ఇలాంటి కార్యక్రమాలలో అనేక సేవలందిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ తండా రమేష్ గౌడ్, కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశగాని నాగరాజుగౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి వెంకన్నగౌడ్, సీనియర్ జర్నలిస్టు బాల్న వెంకటేష్ గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్మెట్ట శ్రీనివాస్ గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలికట్టే సోమన్న గౌడ్, ఏడునూతుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకన్న, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సైదులు, ఎలికట్టే శరత్ బాబు, ఎలుకట్ట మహేష్ బాబు, గట్టు నరేష్ గౌడ్, వద్దకొండ నరేష్, లోడే కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఇల్లు అందజేత

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రంలో దాతల, సహకారం తో గత 30 సంవత్సరాల నుండి శిదిలావస్థలో ని పూరి గుడిసెలో నివసిస్తున్న అందె రెబ్బమ్మ కుటుంబానికి అండగా నిలిచి చక్కని ఇల్లు నిర్మించి గురువారం ఫ్రెండ్లీ కేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గృహ ప్రవేశం చేయించి రెబ్బమ్మ కుటుంబానికి అందజేశారు. ఈసందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ కొడకండ్ల మండల దాతల సహకారం, ఫౌండేషన్ వాలంటీర్స్ యొక్క చేతి కష్టం, మా గురువు అయినా గ్రంట. రవీందర్ ప్రోత్సాహం వల్ల మాత్రమే ఈ పేద వితంతువుకి ఇల్లు నిర్మించడం సాధ్యమైందన్నారు. ఈనూతన గృహ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్, వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ రవీందర్ స్థానిక ఎస్సై సీహెచ్.రాజు, మై రెడీమర్ స్కూల్ చైర్మన్ పెద్దపూడి జాషువాలు రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం గంట రవీందర్ మాట్లాడుతూ ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో ఈఫౌండేషన్ ద్వారా జరిపించాలని ఫౌండేషన్ అధ్యక్షులు ప్రసన్నకుమార్‌ని వారి టీంని అభినందిస్తూ ప్రోత్సహించారు. ఫౌండేషన్ వాలంటరీలకు మనిషికి రూ.వెయ్యి చొప్పున ప్రోత్సాహ బహుమతి ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మారపు భిక్షపతి ఫౌండేషన్ వాలంటీర్ల సేవలను గుర్తించి అందరిని శాలువాతో సత్కరించారు.

కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంగిడి సిద్దులు తండ్రి జంగిడి పర్శయ్య అనారోగ్యంతో మరణించగా స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించి జంగిడి సిద్దయ్యను ఓదార్చి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ నలగోని బాలకిషన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జిల్లా బుచ్చయ్య గుర్రపు బాలరాజు, బచ్చన్నపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహాత్మాచారి, కిషన్, బల్లేపు యాదగిరి తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామస్థాయిలో ఉన్న క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం సీఎం కప్ పోటీలను నిర్వహించడంతో క్రీడాకారులు మండల, జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికయ్యారని ఎంపీడీవో రాములు, మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్యలు తెలిపారు. గురువారం ఎంపీడీవో రాములు, మండల విద్యాశాఖ అధికారి నర్సయ్యలు మాట్లాడుతూ ఈనెల 27 నుండి 30 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి సీఎం కప్ కబడ్డీ పోటీలకు పాలకుర్తి గ్రామానికి చెందిన యువ చైతన్య యూత్ క్రీడాకారులు కమ్మగాని శ్రీకాంత్, గాదెపాక గణేష్, వావిలాల గ్రామానికి చెందిన ఎం.రాణా ప్రతాప్, దండిగా సాయి, మహంకాళి దిలీప్, వల్మిడి గ్రామానికి చెందిన సురేష్, ఈరవెన్ను గ్రామానికి చెందిన వెంకటేష్, కుమార్ లు తమ ప్రతిభను కనబరిచి ఎంపికయ్యారని తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభను కనబరిచి పాలకుర్తికి రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఘనంగా వేం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్ క్యాంపు కార్యాలయంలో ముఖ్య మంత్రి ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం యూత్ కాంగ్రెస్ నాయకులు గూగులోత్ వంశీ నాయక్ ఆధ్వర్యంలో బయ్యారం పీఏసీఎస్ డైరెక్టర్ జూలకంటి సీతారాం రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ రియాజ్ అన్సారీ, ఇస్లావత్ రమేష్, షేక్ ముజ్జు, సిద్దు నాయక్, విక్రమ్, ఫరూక్, సతీష్, గోపాల్, ఇంతియాజ్, హుస్సేన్‌బాబీ, అరిఫ్‌లు పాల్గొన్నారు.

టోకెన్ సమ్మెను జయప్రదం చేయండి

తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పాడియా బీకు

నవతెలంగాణ- తొర్రూరు



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 27, 28 తేదీల్లో జరుప తలపెట్టిన టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(టీయూసీఐ అనుబంధం హెచ్-106)మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పాడియ బీకు అన్నారు. గురువారం తొర్రూరులోని టీయూసీఐ కార్యాలయంలో జరిగిన తొర్రూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 60 వేల మంది గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోవటం లేదన్నారు. 12 వేల గ్రామపంచాయతీలలో ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ, శుభ్రత పరిశుభ్రత పాటిస్తూ జీవితాలను త్యాగం చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నించారు. గత పది నెలలుగా వేతనాలు అందక అప్పులు తెచ్చుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్న గ్రామపంచాయతీ కార్మికులు పట్టణాలకు వలస పోతున్న దౌర్భాగ్యకరమైన పరిస్థితి తెలంగాణలో నెలకొందని ఆరోపించారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇస్తూ పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 27,28 తేదీలో జరుప తలపెట్టిన టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని బీకు పిలుపునిచ్చారు. యూనియన్ మండల అధ్యక్షుడు గుండాల సోమ నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో మండల నాయకులు యాకయ్య, శివ, రవీందర్, బాలు, మహేష్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులు లేని పోరాటం లేదు..



సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి

నవతెలంగాణ-తొర్రూరు

భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తొర్రూర్ మండలంలోని విశ్రాంతి భవనంలో అరుణ పథకాన్ని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమా భిక్షపతి గురువారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి, సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మొట్టమొదటి సరిగా సంపూర్ణ స్వరాజ్యం కావాలని నినాదాలిచ్చి 1925 డిసెంబర్ 26 నాడు కాన్పూర్ నగరంలో సీపీఐ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందని ఆపట్టి నుండి నేటి వరకు కార్మికవర్గ ధృక్పథంతో సమసమాజ లక్ష్యంతో ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. ప్రజలకు ఉచిత విద్య, వైద్యం, నివాస గృహాలు, చదువుకు తగ్గ ఉపాధి, కార్మిక భద్రత, వయసుపై బడిన వారికి జీవించే హక్కు లాంటివి కేవలం కమ్యూనిస్టు ప్రభుత్వాలతోనే సాధ్యమన్నారు. అనంతరం కార్యదర్శి బి.విజయ సారథి సీపీఐ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన కిరణ్‌కుమార్, మండల నాయకులు గణపురం లక్ష్మణ్, వీరన్న, వెంకన్న యాకయ్య ఐలయ్య, భిక్షపతి, సోమన్న చంద్రయ్య, మల్లయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

న్యూ డెమోక్రసీ పార్టీల విలీన సభను జయప్రదం చేయండి

పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-తొర్రూరు

సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రెండు పార్టీల విలీన సభ ఈనెల 28న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని దీనికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి బుడుగుల లింగన్న అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు ఇరుగు నాగన్న, నక్క యాకన్న, యుగంధర్, అనిల్, గొడిశాల మనోజ్, రమేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

మనుస్మృతి ప్రతుల దహనం



నవతెలంగాణ-గార్ల:

మానవ మనుగడకు ప్రమాదం సృష్టించిన మనువు ఆనాటి కాలంలో ఏర్పాటు చేసిన నిచ్చె నమెట్ల కుల వ్యవస్థ సమాజాన్ని వివిధ వర్గాలకు విభజించిందని రెడ్ స్టార్ యూత్ సీనియర్ నాయకులు మందుల ఉపేందర్, వంగూరి కొండయ్యలు అన్నారు. మనుస్మృతి దహన దివాస్ సందర్భంగా బుధవారం మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో రెడ్ స్టార్ యూత్ అధ్వర్యంలో మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు వి.శ్రీను, సిహెచ్. కొండయ్య, వి.ప్రణయ్, కె.నరేష్, ఎం.నాగమణి, ఎం.స్వరూప,ె కమంజుల, అఖిల, ప్రవీణ్, అజయ్, బన్ని, బిట్టు, గుణ్ణు, అనిల్, డి.బాబు, వి.రాంబాబు, డి.శ్రీను, డి.నాగరాజు, వి.అశోక్, ఎం.శ్రీకాంత్, సాయి, ప్రదీప్, చందు, నిఖిల్ తదితరులు ఉన్నారు.

బెల్ట్‌షాపులను రద్దు చేయాలి

సీపీఐఎంఎల్ న్యూడమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా..



నవతెలంగాణ-బయ్యారం:

మండలంలో మద్యాం వ్యాపారులు అడ్డూ అదుపులేని దోపిడీకి పాల్పడుతున్నారని, ఒక్కో క్వార్టర్, బీరు సీసాలపై ఎమ్మార్పీ ధర కంటే రూ.20 నుండి రూ.30లు అదనంగా తీసుకొంటున్నారని, బెల్టు షాపుల వారు దీనిపై మరో రూ.వసూలు చేస్తున్నారని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణ ఆరోపించారు. గురువారం మండలంలోని కంబాలపల్లిలో బెల్టు షాపులను రద్దు చేయాలని కోరుతూ మహిళలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమంలో నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు, బానోత్ నర్సింహ, గంగారపు భిక్షపతి, చింతా క్రిష్ణ, చంద్రయ్య, భూక్యా రాము, కుక్కమూడి జనార్దన్, పూనెం వెంకటేశ్వర్లు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కల్వలలో.. వేం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండలంలోని కల్వల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారుడు వేంనరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా గ్రామంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా నరేందర్ రెడ్డి అనేక పదవులు పొంది నిండు నూరేళ్ల వర్ధిల్లాలని కొనియాడారు. ఈకార్యక్రమంలో నాయకులు మండల నాయకులు పెరుమాండ్ల ఎల్లగౌడ్, పాల శ్రీనివాస్, గంట అశోక్‌రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు స్వరూప శ్రీనివాస్, భూక్య మల్సూర్, భూక్య రామచంద్రునాయక్, గంట బాలకృష్ణారెడ్డి, శ్రీనివాస్, ఓరుగంటి వెంకన్న, బొగ్గుల చంద్రశేఖర్, బొగ్గుల నాగయ్య, బేతు అశోక్, బొడ్డు భిక్షం, కందిపాటి శ్యాము, హరీష్ అనుఫ్, పెదగాని శ్రీను, దొనికెని వీరస్వామి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చలో మానుకోటను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జనవరి 5న నిర్వహించే చలో మహబూబాబాద్‌ను జయప్రదం చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ పిలుపునిచ్చారు గురువారం స్థానిక ఎమ్మార్వో సెంటర్ లో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జనవరి 5న మానుకోటలో జరిగే సభను విజయవంతం చేయాలని కరపత్ర ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో వాసు నాయక్, భూక్య శ్రీనునాయక్, బాధావత్ భిక్షంనాయక్, ధారావత్ హథీరాంనాయక్, ధరావత్ రమేష్ నాయక్, రాజేందర్‌నాయక్, మునేష్ నాయక్, రాంబాబు నాయక్‌లు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

ఆయిల్ ఫెడ్ అధికారి రాములు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



ఆయిల్‌ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని ఆయిల్ ఫెడ్ అధికారి సీహెచ్. రాములు కోరారు. జిల్లాలోని మల్యాల కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగిన కిసాన్ మేళా, వ్యవసాయ ప్రదర్శనలో ఆయిల్ ఫామ్ రైతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రాములు మాట్లాడుతూ జిల్లాలో 8500 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు ఉందని, 300 పై చిలుకు ఎకరాల్లో పంట (కోతకు) దిగుబడికి సిద్ధంగా ఉందన్నారు. ఈ ఏడాది లక్ష మొక్కలను రైతులకు అందించడం జరిగిందని, హరిపిరాలలో ఉన్న నర్సరీలో 4లక్షల మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. డీడీలు కట్టిన రైతులు ఫామ్ ఆయిల్ మొక్కలను తీసుకోవాలన్నారు. ఆయిల్ ఫామ్ విస్తరణకు ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గార్ల:

మండల కేంద్రంలోని స్థానిక నెహ్రూ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ అధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నరేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు భూక్య నాగేశ్వరావు, షేక్ యాకూబ్ పాషా, బానోతు హతిరాం, శ్రీను, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





నర్సరీ మిరప నారుతో మోసపోయాం

రైతుల ఆవేదన

నవతెలంగాణ-గార్ల:

నర్సరీలో కొనుగోలు చేసిన మిర్చి మొక్కలను మిర్చి తోటలో నాటి తీవ్రంగా మోసపోయామని గిరిజన రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వివరాల లోకి వెళితే మండలం లోని చిన్న బంజార పంచాయతీ కేలోతుతండాకు చెందిన గిరిజన రైతులు తెలిపిన వివరాల ప్రకారం వైరాలోని మల్లీశ్వరి నర్సరీ లో మిర్చి పంట సాగు కోసం సన్న మిర్చి, వరి, నారు కొనుగోలు చేయడం జరిగిందని, కాని మిర్చి నారులో కల్తీ మొక్కలు రావడం వలన మిర్చి తోటలో పెద్ద పెద్ద మిరపకాయలు, అక్కడక్కడ క్యాప్సికం కాయలు కాయడం జరిగిందని ఆవేదన వెలిబుచ్చారు. తండాకు చెందిన కేశోతు శ్రీను రెండు ఎకరాలు, కేశోతు బుజ్జి ఎకరం 30 గుంటలు, భూక్య వీరన్న ఎకరంన్నర, భూక్య వీరన్న ఎకరం, భూక్య మోహన్ అనే కౌలు రైతు ఎకరం, కేశోతు సురేష్ ఎకరం, గుగులోత్ కిషన్ ఎకరంన్నర భూములలో మిర్చి తోటలు సాగు చేయగా లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టామని వాపోయారు. మిరప నారు కొనుగోలు చేసి మిర్చి తోట వేయగా కల్తీ రావడంతో తోటలో లావు కాయలు ఏపుగా పెరిగాయని వాపోయారు. అప్పులు తెచ్చి మిర్చి పంటలకు పెట్టుబడి పెట్టడం జరిగిందని, ఇలా కల్తీ మిరప కాయలు కాయడం వలన పంట దిగుబడి తగ్గడం, లావు కాయలకు ధరలు లేకపోవడంతో నర్సరీ లో మిరప నారు కొనుగోలు చేసిన గిరిజన రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఎన్ని సార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదని, సంబంధిత అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. ఈవిషయంపై ఎవో కె.రామారావును వివరణ కోరగా నర్సరీ లో మిరప నారు కొనుగోలు చేసి మిర్చి పంటలు కల్తీ అయినట్లు తమ దృష్టికి రాలేదని ఫిర్యాదు చేస్తే శాస్త్రవేత్తలకు సిఫారసు చేస్తామని చెప్పారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ -కొత్తగూడ

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి రూ.8 లక్షల 50 వేల సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అనారోగ్య రీత్యా కార్పొరేట్ హాస్పిటల్‌లో మెరుగైన వైద్యం కోసం చికిత్స నిమిత్తం కొరకు అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ప్రభుత్వపరంగా ఆయా దరఖాస్తును బట్టి వైద్య భరోసా కింద లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో సుంకరబోయిన మొగిలి, మండల బ్లాక్ అధ్యక్షులు, బానోతు రూప్‌సింగ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, బోయినేని ప్రశాంత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు, ఇర్ప రాజేశ్వర్ గోవిందపూర్, మాజీ సర్పంచ్, గుగులోత్ రజిత, సూర్య మాజీ సర్పంచ్, నోముల ప్రశాంత్ యాదవ్, జిల్లా యూత్ కార్యదర్శి, వల్లపు రంజిత్, జిల్లా ఓబీసీ కార్యదర్శి, సోలెం వెంకన్న, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత కృపా మందిరంలో.. క్రిస్మస్ వేడుకలు..

నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలోని జీసస్ ట్రూత్ మినిస్ట్రీస్ శాశ్వత కృపా మందిరంలో క్రిస్మస్ వేడుకలను బుధవారం ఫాదర్ డేవిడ్ పాల్ నేతృత్వంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన ప్రార్ధనల్లో డేవిడ్ పాల్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు, విశ్వ మానవాళి అనుసరించ తగినవని, మానవులు శాంతి సౌఖ్యాలతో ధర్మబద్ధంగా జీవించాలని క్రీస్తు ప్రవచించాడని తెలిపారు. ప్రతి ఒక్కరు రాగద్వేషాలను విడనాడి , ప్రతి ఒక్కరు క్రీస్తు బోధనలను అనుసరిస్తూ జీవించాలని సూచించారు. ప్రార్ధనల్లో మండలం లోని వివిధ గ్రామాలనుంచి క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విందు ఏర్పాటు చేసిన ముస్లిం యువకుడు షేక్ సల్మాన్ పాషా



క్రిస్మస్ వేడుకల్లకు హాజరైన సుమారు 150 మంది క్రైస్తవ సోదరులకు మండల కేంద్రానికి చెందిన షేక్ సల్మాన్ పాషా అనే ముస్లిం యువకుడు విందు ఏర్పాటు చేసి , తన లోని లౌకిక స్ఫూర్తిని చాటాడు. ఈ సందర్భంగా సల్మాన్ మాట్లాడుతూ భిన్నత్వం లో ఏకత్వం అనే రాజ్యాంగ స్ఫూర్తి కి అనుగుణంగానే తాను నడుచుకుంటున్నానని, తాను జన్మతహా ముస్లింనని, అయినప్పటికీ, ఇతర మతాలను, వారి ఆచార సాంప్రదాయాలను తాను గౌరవిస్తానని, గతంలో కూడా తాను అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేశానని మునుముందు కూడా కొనసాగిస్తానని సల్మాన్ తెలిపారు. కాగా క్రిస్మస్ సందర్భంగా సల్మాన్ విందు ఏర్పాటు చేయడం పట్ల పలవురు హర్షం వ్యక్తం చేశారు.

తుడుందెబ్బ మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కొత్తగూడ

తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసీలు తమకు భారత రాజ్యాంగంలో కల్పించబడిన హక్కులు, అమలు, ఉద్యోగ, ఉపాధి, కల్పన కోసం ప్రజా పోరాటం చేయడం కోసం సిద్ధం కావాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ పిలుపునిచ్చింది. గురువారం మండల కేంద్రంలో కన్వీనర్ ఈక విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కో-కన్వీనర్ ఆగబోయిన రవి హాజరై మాట్లాడారు. తుడుందెబ్బ ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభను జనవరి 12 2025నహన్మకొండలోని అంబేద్కర్ భవన్ లో నిర్వహించడం జరుగుతుందని, ఈమహాసభను విజయవంతం చేసేందుకు తుడుందెబ్బ నాయకత్వం పాటు పడాలని ఈమహాసభకు ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీ యువత, భారీ ఎత్తున హాజరై జాతి అస్తిత్వం కోసం ఉద్యమంలో కలసిరావాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో రాష్ట్ర కో-కన్వీనర్ సిద్దబోయిన సంజీవ, జిల్లా కో-కన్వీనర్‌లు కుంజ నర్సింగరావు, అల్లెం జంపయ్య, మండల కో-కన్వీనర్లు సిద్దబోయిన లక్ష్మీనారాయణ, జీవన్‌లు పాల్గొన్నారు.

